**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 6 | volume: 1 , Issue: 6 | ఆదివారం 3 ఆగష్టు 2025 పేజీలు : 8 వెల : 3.00


## ట్రంప్ విమర్శలకు మోదీ కౌంటర్

- త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ అవతరిస్తుందన్న ప్రధాని...
- 2028 నాటికి మూడో స్థానం ఖాయమంటున్న మోర్గాన్ స్టాన్లీ నివేదిక...
- ప్రగతి ఫలాలు నిరుపేదలకూ అందుతున్నాయని మోదీ వ్యాఖ్య...
- ప్రపంచ వృద్ధిలో 16 శాతానికి పైగా వాటా భారత్‌దేనని స్పష్టీకరణ...



భారత ఆర్థిక వ్యవస్థ 'చచ్చిపోయింది' (డెడ్ ఎకానమీ) అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర విమర్శలపై ప్రధాని నరేంద్ర మోదీ గట్టిగా బదులిచ్చారు. భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోందని, విమర్శలకు గణాంకాలే సమాధానం చెబుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం భారత, అంతర్జాతీయ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ విషయంపై స్పందించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. "భారత్ సాధిస్తున్న వృద్ధి, ప్రగతి ఫలాలు దేశంలోని నిరుపేదలకు, అట్టడుగు వర్గాలకు సైతం అందుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దీనికి నిదర్శనం" అని మోదీ పేర్కొన్నారు.ప్రధాని మోదీ వ్యాఖ్యలకు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నివేదికలు కూడా బలం చేకూరుస్తున్నాయి. ప్రముఖ సంస్థ మోర్గాన్ స్టాన్లీ 2025లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని అంచనా వేసింది. గతంలో ఘనా వంటి దేశాల్లో పర్యటించినప్పుడు కూడా మోదీ ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ప్రపంచ వృద్ధిలో భారత్ వాటా దాదాపు 16 శాతంగా ఉందని, స్టార్టప్ వ్యవస్థలో ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలిచిందని ఆయన గుర్తుచేశారు. యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) వంటి డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలు కేవలం భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు తెచ్చాయని వివరించారు.ఆత్మనిర్భర్ భారత్, దేశీయ తయారీకి ప్రోత్సాహకాలు, డిజిటల్ మౌలిక వసతుల బలోపేతం వంటి ప్రభుత్వ విధానాలు ఈ ఆర్థిక ప్రగతికి పునాదులు వేశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. జర్మనీ, జపాన్ వంటి దేశాలను అధిగమించి భారత్ ముందుకు సాగుతున్న తరుణంలో ట్రంప్ వంటి విమర్శకులకు ప్రధాని మోదీ గణాంకాలతోనే సమాధానం ఇచ్చారు.

## కాంగ్రెస్ మాత్రమే
### మోదీని కుర్చీ నుంచి దింపగలదు




ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ తన కుర్చీ వదులుకోవడానికి సిద్ధంగా లేరని విమర్శించారు. 75 ఏళ్లు నిండిన వారిని పదవి నుంచి వైదొలగాలని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ చెప్పినా మోదీ ఎందుకు వినడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. 2001 నుంచి మోదీ కుర్చీ ఎందుకు వదలడం లేదని ప్రశ్నించారు రేవంత్ రెడ్డి. అద్వానీ, మురళీ మనోహర్‌జోషికి వర్తించిన వయసు మోదీకి వర్తించదా? అని నిలదీశారు. మోదీని వచ్చే ఎన్నికల్లో కుర్చీ నుంచి దించేది రాహుల్ గాంధీ మాత్రమేనని ఉద్ఘాటించారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ నేతృత్వంలో మోదీని ఓడిస్తామని హెచ్చరించారు. మోదీని ఓడిస్తాం, దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుతామని ఉద్ఘాటించారు. ఢిల్లీలో సీఎం రేవత్‌రెడ్డి పర్యటిస్తున్నారు. ఇవాళ(శనివారం) ఢిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు.దేశానికి రాజ్యాంగాన్ని ఇచ్చింది కాంగ్రెస్ అని సీఎం రేవంత్‌రెడ్డి నొక్కిచెప్పారు. సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న పార్టీ కాంగ్రెస్ అని అభివర్ణించారు. బీజేపీతో సహా అన్ని పార్టీలూ అధికారంలో లేకపోతే ఇంటికే పరిమితమని విమర్శించారు. అధికారంలో ఉన్నా లేకున్నా కాంగ్రెస్‌ది ప్రజాపక్షమేనని ఉద్ఘాటించారు. పాకిస్థాన్‌పై యుద్ధం చేసి తూర్పు పాకిస్థాన్‌ని విడదీసింది కాంగ్రెస్ అని గుర్తుచేశారు. దేశం కోసం తన ప్రాణాన్ని కూడా ఇందిరాగాంధీ త్యాగం చేశారని కొనియాడారు.

## ఆకస్మిక వరదలకు కూలిన కాఫర్‌డ్యామ్



**- కొట్టుకుపోయిన వాహనాలు..**

హిల్ స్టేట్ హిమాచల్ ప్రదేశ్ ను గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఈ వర్షాలకు పలు చోట్ల ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. తాజాగా కులు జిల్లాలో కురిసిన ఎడతెరిపి లేని వర్షాలకు వరద పోటెత్తింది. దీంతో జిల్లాలోని మలానా-1 జలవిద్యుత్ ప్రాజెక్టు లో భాగమైన కాఫర్‌డ్యామ్ ఒక్కసారిగా కూలిపోయింది. ఆనకట్టు సమీపంలో ఉన్న భారీ యంత్రాలు, వాహనాలు వరద నీటిలో కొట్టుకుపోయాయి . హైడ్రా క్రేన్, డంపర్ ట్రక్, రాక్ బ్రేకర్, క్యాంపర్ వరద ప్రవాహంలో కొట్టుకుపోయాయి. ఇందుకు సంబంధించిన షాకింగ్ దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, ఆకస్మిక వరదలకు పార్వతి నది నీటి మట్టం పెరిగింది. దీంతో నదీ పరివాహ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే అభివృద్ధి




**- మాజీ మంత్రి హరీశ్‌రావు ...**

కరోనా ప్రజల జీవితాల్లో అనేక మార్పులు తీసుకొచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆరోగ్యం పట్ల క్రమశిక్షణ ఉండాలని కరోనా ప్రపంచానికి నేర్పించిందని తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళా నిలయంలో జరిగిన మహిళా యోగా పోటీల కార్యక్రమానికి హరీశ్‌రావు ముఖ్యమంత్రిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. అభివృద్ధి అంటే నాలుగు కాలేజీలు, నాలుగు రోడ్లు, నాలుగు స్టేడియాలు కట్టడం కాదని.. ప్రజల జీవన ప్రమాణాలు మారాలని అన్నారు. ఆరోగ్య సిద్ధిపేటే..అభివృద్ధి సిద్ధిపేట అని వ్యాఖ్యానించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే అది అభివృద్ధి అని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండటం కూడా అభివృద్ధిలో భాగమవ్వాలని కోరారు. ఆరోగ్యమే మహా భాగ్యమని పెద్దలు అన్నారని.. లక్షలు ఖర్చుపెట్టి హాస్పిటల్లో నయం చేసుకునే కన్నా స్వీయ క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.పిల్లలు ఫిజికల్ గేమ్స్ ఆడటం మానేసి.. ఆన్‌లైన్ గేమ్స్ మొదలు పెట్టారని హరీశ్‌రావు అన్నారు. ఇవ్వాళ తల్లులు కూడా పిల్లలకు స్మార్ట్ ఫోన్ ఇస్తున్నారని.. పిల్లలకు అన్నం తినిపించడం ఈజీ అయ్యింది కానీ అది మంచిది కాదని హితవుపలికారు. యోగా మనలో మానసిక ఒత్తిడిని దూరం చేస్తుందని అన్నారు. యోగా చేయడం ద్వారా మన ఆరోగ్యాన్ని, మన శరీరాన్ని బాగా ఉంచుకోవచ్చని తెలిపారు. మంచం మీద పడ్డాక ఎంత బాధపడ్డా ఏం రాదని అన్నారు. అందుకే తప్పకుండా అందరూ యోగా చేయడం నేర్చుకోవాలని సూచించారు. ప్రతిరోజూ అవుట్ డోర్స్ గేమ్స్ ఆడాలన్నారు. జంక్ ఫుడ్ తినవద్దని సూచించారు. మితమైన ఆహారంతోనే అమితమైన ఆరోగ్యమని అన్నారు. యోగా, గేమ్స్ వల్ల ఓటమిని జీర్ణించుకునే శక్తి వస్తుందని చెప్పారు. జీవితంలో ఒడిదొడుకులు నేర్చుకుంటారని అన్నారు. సిద్ధిపేట ఈ రోజు జాతీయ స్థాయిలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు.

## పాము కాటేసిన తల్లిని
### వీపుపై ఐదు కిలోమీటర్లు మోసిన బాలిక



భువనేశ్వర్: ఇంట్లో నిద్రిస్తున్న ఒక మహిళను పాము కాటేసింది. తల్లికి చికిత్స కోసం కూతురైన బాలిక ఎంతో ప్రయత్నించింది. సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో తల్లిని వీపుపై ఐదు కిలోమీటర్లు మోసింది. అయితే సకాలంలో చికిత్స అందకపోవడంతో ఆ బాలిక తన తల్లిని బతికించుకోలేకపోయింది. బీజేపీ పాలిత ఒడిశాలో ఈ విషాద సంఘటన జరిగింది. కంధమాల్ జిల్లాలోని మారుమూల డుమెరిపడ గ్రామానికి చెందిన బలమదు మాఝి శుక్రవారం రాత్రి ఇంట్లో నిద్రించగా పాము కాటేసింది. గమనించిన కుటుంబ సభ్యులు అంబులెన్స్ కోసం ఫోన్ చేశారు. కాగా, డుమెరిపడ గ్రామానికి సరైన రోడ్డు మార్గం లేదు. దీంతో ఆ గ్రామానికి ఎనిమిది కిలోమీటర్ల దూరం వరకు అంబులెన్స్ చేరుకున్నది. ఈ నేపథ్యంలో కుమార్తె అయిన బాలిక రజని తల్లిని వీపుపై ఐదు కిలోమీటర్లు మోసింది. బంధువులతో కలిసి అటవీ మార్గంలో నడిచింది. అక్కడి నుంచి మూడు కిలోమీటర్లు బైక్‌పై తల్లితో ప్రయాణించి అంబులెన్స్ ఉన్న సారముండికి చేరుకున్నది. మరోవైపు పాము కాటేసిన బలమదును తొలుత తుముడిబంద్ ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. ఆ తర్వాత బలిగూడ సబ్ డివిజనల్ ఆసుపత్రికి ఆమెను తరలించారు. అయితే వైద్యం అందడంలో ఆలస్యం వల్ల ఆ మహిళ మరణించినట్లు వైద్యులు తెలిపారు. దీంతో పోస్ట్‌మార్టం తర్వాత తల్లి మృతదేహాన్ని మంచంపై తమ గ్రామానికి ఆమె పిల్లలు మోసుకెళ్లారు. కాగా, సకాలంలో చికిత్స అందక గతంలో తండ్రిని, తాజాగా తల్లిని ఆ పిల్లలు కోల్పోయారు. దీంతో మారుమూల డుమెరిపడ గిరిజన గ్రామంలో విషాద వాతావరణం నెలకొన్నది. ఈ నేపథ్యంలో గ్రామానికి సరైన రోడ్డు మార్గం, మౌలిక సదుపాయాలు సమకూర్చని ప్రభుత్వంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బీసీ రిజర్వేషన్‌లు తగ్గించేందుకు కాంగ్రెస్ కుట్ర



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో వందరోజుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందనికానీ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. రిజర్వేషన్‌లు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై బట్టకాల్చి మీద వేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇది బీసీ రిజర్వేషన్ల కోసం కాదని.. ముస్లింలకు మేలు చేసేదని విమర్శించారు. గతంలో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి కుదించారని ఆరోపించారు.ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నా నిర్వహించింది. తెలంగాణ ఏ విషయం లో ఆదర్శమో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ దేశ ప్రజలను మభ్యపెట్టేలా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాయలో మనం పడకూడదని సూచించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం అన్ని బీసీ సంఘాలు పోరాటం చేయాలని కోరారు. బీసీలకు బీజేపీ అండగా ఉంటుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## కేరళ సన్యాసినిలకు
## షరతులతో కూడిన బెయిల్

మానవ అక్రమ రవాణా కు, బలవంతపు మత మార్పిడి లకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో గత వారం ఛత్తీస్‌గఢ్ లో అరెస్టయిన ఇద్దరు కేరళ సన్యాసినిల కు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ కి చెందిన ప్రత్యేక కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అందుకు ఇద్దరు సన్యాసినిలు వారి పాస్‌పోర్టులను సరెండర్ చేయాలని, ఒక్కొక్కరు రూ.50 వేల చొప్పున పూచీకత్తు పెట్టాలని, ఒక్కొక్కరికి ఇద్దరు వ్యక్తుల చొప్పున ష్యూరిటీ ఇవ్వాలని కోర్టు షరతులు విధించింది. కాగా కేరళకు చెందిన ఆ ఇద్దరు సన్యాసినిలు ముగ్గురు గిరిజన బాలికలను మతమార్పిడి చేయించేందుకు ప్రయత్నించారని బజరంగ్ దల్, హిందూవాహిని సంఘాల ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.సన్యాసినులను అరెస్ట్ చేశారు. బెయిల్ కోసం సన్యాసినిలు ముందు దుర్గ్‌లోని సెషన్స్ కోర్టును ఆశ్రయించారు. అయితే వారి బెయిల్ పిటిషన్‌లను సెషన్స్ కోర్టు తోసిపుచ్చింది. మానవ అక్రమ రవాణా కేసులలో నిందితులకు బెయిల్ మంజూరు చేసే అధికారం భారత న్యాయ సంహిత నిబంధనల ప్రకారం సెషన్స్ కోర్టుకు లేదని, కాబట్టి బెయిల్ కోసం ఎన్ఐఏ స్పెషల్ కోర్టును ఆశ్రయించాలని సెషన్స్ కోర్టు జడ్జి సూచించారు. దాంతో కేరళ సన్యాసినిలు ఎన్ఐఏ స్పెషల్ కోర్టును ఆశ్రయించి బెయిల్ పొందారు.

# గజ్వేల్ నియోజకవర్గానికి

## తాగునీరు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే



**– సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి...**

**గజ్వేల్ ఆగస్టు 02 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** గజ్వేల్ నియోజకవర్గానికి తాగునీరు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే`ంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శనివారం కోమటిబ మిషన్ భగీరథ తాగునీటి పథకం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అభివృద్ధికి అట్టడుగుని నిలిచిన పేదల సంక్షేమం తమ లక్ష్యం కాగా, ఇందిరమ్మ పాలనతో పేదలు సంతోషంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా గజ్వేల్ ప్రజల తాగునీటి కష్టాలను దృష్టిలో పెట్టుకొని అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గోదావరి సుజల స్రవంతి పథకాన్ని చేపట్టగా, ఆ నీటిని మళ్లించి దానిని తన గొప్పగా చెప్పుకొని కేసీఆర్ ప్రచార ఆర్భాటం చేసినట్లు ఎద్దేవా చేశారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టగానే జీఓ 433 ద్వారా రూ 210 కోట్లు కేటాయించి గజ్వేల్ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేసినట్లు తెలిపారు. దీంతో పూర్తిస్థాయిలో తాగునీటి పథకం నీటి సరఫరా పనులు పూర్తిచేసి నేటి నుండి పంపింగ్ ప్రారంభించినట్లు తెలిపారు. ఇంతకాలం మల్లన్న సాగర్ నీటిని హరీష్ రావు సిద్దిపేటకు తరలించుకు పోగా, ఆయనకు కొమ్ముకాస్తున్న కొందరు తాబేదార్లూ ఇక్కడి ప్రజలను అభివృద్ధి పేరిట తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆరోపించారు. తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాల కల్పనలో కాంగ్రెస్ ముందుండి పరిష్కరిస్తుండగా, కెసిఆర్ మాత్రం తనకు కమిషన్లు వచ్చే పనులు చేపట్టి రూ వేలకోట్లు దండుకున్నట్లు విమర్శించారు. ఇంకా గజ్వేల్ కు పట్టిన శని వీడకుండా ప్రజల సొమ్ముతో కెసిఆర్ జల్సాలు చేస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గజ్వేల్ ప్రతినిధిగా ఇక్కడి ప్రజలు నమ్మి ఓటేస్తే చిన్నచిన్న సమస్యలు కూడా పరిష్కరించకుండా, కెసిఆర్ తాను చేసిన అవినీతి, అక్రమాల బాగోతం నుండి బయటపడేందుకు ప్రతినిత్యం కేటీఆర్, హరీష్ రావులతో దొంగ చాటు సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా గజ్వేల్ ప్రజలు వాస్తవాలు గ్రహించాలని, అభివృద్ధి పేరిట రూ కోట్లు దోచుకున్న బిఆర్ఎస్ నేతలను గ్రామాల్లో నిలదీయాలని వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, నాచగిరి ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గుప్త, నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, తూప్రాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ కృష్ణ, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కనకయ్య సుఖేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు కర్ణకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, యాదయ్య, డాక్టర్ వహీద్, నర్సాగౌడ్, సీనియర్ నాయకులు కుంట్ల లక్ష్మారెడ్డి గాడిపల్లి శ్రీను, గుంటూకు శీను, కొండల్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, డప్పు గణేష్, అజ్గర్, జహీర్, జహంగీర్, శివులు తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ ఎన్క్లేవ్ కాలనీలో రహదారి సమస్యపై కాలనీ వాసుల ఆవేదన



**–రోడ్ నం.7 అభివృద్ధి పనులు తక్షణమే చేపట్టాలని విజ్ఞప్తి...**

**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 2 మన వార్త ప్రతినిధి అంతోని :** అల్వాల్ సర్కిల్‌లోని 133వ డివిజన్ రాయల్ ఎంక్లేవే కాలనీ వాసులు కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ సమావేశమయ్యారు. తమ కాలనీలోని ఇంటర్నల్ రోడ్ నం.7 కు సంబంధించి ఒక వినతి పత్రం అందజేశారు.కాలనీ వాసులు రహదారి దుస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, తక్షణమే అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.రహదారి దెబ్బతినడంతో వర్షాకాలంలో ఇబ్బందులు వృద్ధులు,పిల్లలు, వాహనదారులు రాకపోకల్లో ఎదుర్కొంటున్న కష్టాలు కాలనీలో శుభ్రత మరియు రవాణా సౌకర్యాలపై ప్రతికూల ప్రభావం ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ,కాలనీ వాసుల సమస్యలను గమనించాం. రహదారి పనులను సమీక్షించి త్వరితగతిన తగిన చర్యలు తీసుకుంటాం అనిభరోసా ఇచ్చారు.

## క్రిస్టియన్ సెమెట్రీని పునరుద్ధరించాలి



**–క్రిస్టియన్ కమ్యూనిటీకి న్యాయం చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ డిమాండ్.....**

**కంటోన్మెంట్ ఆగస్టు 2 మన వార్త ప్రతినిధి అంతోని :**కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కంటోన్మెంట్ డిఫెన్స్ ఎస్టేట్ ఆఫీసర్ (డిఇఓ) ను వారి కార్యాలయంలో కలిసి, నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి క్రిస్టియన్ సెమెట్రీని పునరుద్ధరించి క్రిస్టియన్ కమ్యూనిటీకి అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నో ఏళ్లుగా క్రిస్టియన్ కమ్యూనిటీ సభ్యులు కంటోన్మెంట్ బోర్డుకు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ, వారి సమస్య పరిష్కారం కానందున ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు.ఎమ్మెల్యే గణేష్ తిరుమలగిరి క్రిస్టియన్ సెమెట్రీ పునరుద్ధరణ సెమెట్రీని క్రిస్టియన్ కమ్యూనిటీకి అప్పగించడం ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను తక్షణమే పరిష్కరించడం నియోజకవర్గంలోని ఇతర సమస్యలపై కంటోన్మెంట్ బోర్డు తక్షణ చర్యలు ఈ సమావేశంలో ఎమ్మెల్యే వెంట బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, కాంగ్రెస్ నాయకుడు సంకి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్పర్ ప్రోగ్రాం..



**వేములవాడ , ఆగస్టు 02 (మన వార్త ప్రతినిధి నందు రావు)** వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సరస్వతి బ్లాక్ నందు శనివారం రోజు కమ్యూనిటీ హెల్పర్ ప్రోగ్రాంను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ హాజరై పిల్లలకు వివిధ వృత్తి పట్ల అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల ప్రిన్సిపల్ హాజరైనారు.

## డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాల దరఖాస్తుకు చివరి తేదీ ఆగస్టు 13



**గంభీరావుపేట. ఆగస్టు 2 మన వార్త ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో డిగ్రీ మొదటి సంవత్సరం బిఏ. బీకాం, బీఎస్సీ కోర్సులలో 2025-2026 విద్యా సంవత్సరానికి ప్రవేశ ప్రకటనను అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వారు విడుదల చేశారు. డిగ్రీలో కొత్తగా అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థిని విద్యార్థులు మరియు ప్రభుత్వ రంగంలోనూ ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగాలు చేస్తున్నటువంటి వ్యక్తులు కూడా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ చదవడానికి మంచి అవకాశంగా భావించి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతతో పాటు , ఓపెన్ ఇంటర్, ఐటిఐ, ఒకేషనల్ కోర్సులు మరియు 10 ం 2 కోర్సులు ఉత్తీర్ణమైన వాళ్ళు డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ పొందడానికి అర్హులు.డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరడానికి ఆన్లైన్లో అప్లై చేసి దరఖాస్తు తో పాటు ఇంటర్మీడియట్ పాసైన సర్టిఫికెట్ మరియు పదవ తరగతి సర్టిఫికెట్లు, అదేవిధంగా కులము, ఆధార్ కార్డు ధృవ పత్రములను ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేట అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ లో(LSC- 230) దరఖాస్తులు సమర్పించవలసినదిగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి మరియు సమన్వయకర్త వి.వాణి తెలిపారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆన్లైన్ ఎడ్యుకేషన్ నీట్ మెడిసిన్, ఐఐటీ జేఈఈ, ఐఐటి ఫౌండేషన్..



**వేములవాడ , ఆగస్టు 02 (మన వార్త ప్రతినిధి నందు రావు)** మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాల కళాశాల నందు అనకాడమీ ఆన్లైన్ డిజిటల్ ఎడ్యుకేషన్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి ఎంతో ముందు చూపుతో విద్యాశాఖను తన వద్ద ఉంచుకొని బడుగు బలహీన వర్గాల పిల్లలందరికీ కూడా మంచి విద్యను అందించాలనే ఉద్దేశంతో అనేక వినూత్న కార్యక్రమాలతో నూతన ఒరవడితో ముందుకు వెళుతున్నారు దీనిలో భాగంగా మన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించి మహిళా శిశు సంక్షేమ శాఖ సహకారంతో జిల్లాలోని అన్ని పాఠశాలలకు విస్తరించడం మంచి శుభ పరిణామం అని పేర్కొన్నారు.దీనిలో భాగంగా ఐఐటి ఫౌండేషన్, నీట్ మెడిసిన్, ఐఐటి జేఈఈ సంబంధించిన ఆన్లైన్ శిక్షణ తరగతుల కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసి శనివారం రోజు వాటిని ప్రారంభించి వాటి యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు వివరించడం జరిగింది. ముఖ్యమంత్రి విద్యార్థుల కోసం నాణ్యమైన భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని అటువంటి ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్కిల్ యూనివర్సిటీ లాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని వివరించారు.దీనిలో భాగంగా ప్రతిరోజు ఈ పాఠ్యాంశాలని విద్యార్థిని విద్యార్థులకు చేరేలాగా ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయాలని సూచించడం జరిగింది. దేశంలోని ప్రతిష్టాత్మక సంస్థలైన ఐఐటీలు ఐఏఎంలు ఎయిమ్స్ లాంటి సంస్థలలో పనిచేస్తున్న సిబ్బంది ఆ సంస్థలలో ఎంపికైన విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ శిక్షణను కొనసాగిస్తారని చెప్పారు. తద్వారా బడుగు బలహీనవర్గాలకు చెందిన పిల్లలకు కూడా అత్యంత నాణ్యమైన విద్య అందించే అవకాశం లభిస్తుందని తెలియజేశారు.. మనం అందించే బోధనతో పాటు అదనంగా ప్రైవేటు కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ఆన్లైన్ ద్వారా విద్యను కూడా అందించినట్లయితే భవిష్యత్తులో వారికి ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేయడం జరిగింది. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన విద్యావేత్తలు శిక్షకులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి యొక్క విలువైన సూచనలను బోధనను అందిస్తారని తెలిపారు. విద్యార్థులు సైతం క్రమశిక్షణతో ఇప్పటినుండే ముందు చూపుతో వ్యవహరించాలని మంచి ఫలితాలు అందుకోవడానికి కృషి చేయాలని సూచించారు అలాగే ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. సందర్భంగా జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ రోజా, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు , ప్రిన్సిపాల్ శ్యామల ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కౌకూర్ లో డ్రైనేజ్ సమస్య పరిష్కాంర దిశగా అడుగులు



**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 2 మన వార్త ప్రతినిధి అంతోని :** మైనంపల్లి హనుమంత్ నాయకత్వంలో కౌకూర్ బస్‌స్టాప్ వద్ద ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న ప్రమాదకరమైన అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సమస్య పరిష్కార దిశగా ముఖ్యమైన అడుగు ముందుకు వేయబడింది.ఇప్పటికీ సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదు కాని,శాశ్వత పరిష్కారం కోసం త్వరితగతిన చర్యలు కొనసాగుతున్నాయని సంబంధిత అధికారులు తెలిపారు.కౌకూర్ బస్‌స్టాప్ వద్ద ఉన్న డ్రైనేజ్ సమస్యకు తాత్కాలిక పరిష్కారం శాశ్వత పరిష్కారం కోసం జిహెచ్ఎంసి, హైడ్రా బృందం కృషి ప్రజల శుభ్రత, భద్రత, సౌలభ్యం దిశగా అడుగులు.జిహెచ్ఎంసి డి.ఇ.రఘు అంకితభావంతో పనిచేసిన హైడ్రా టీమ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ అభివృద్ధి కౌకూర్ ప్రాంత ప్రజలకు శుభ్రత, భద్రత,మరియు దైనందిన సౌకర్యాల పరంగా ఒక కీలకమైన ముందడుగుగా నిలుస్తుంది.కార్పొరేటర్ జితేందర్ నాథ్ కృషి వల్లే సాధ్యమైందని కాంగ్రెస్ సీనియర్ లీడర్ సోషల్ యాక్టివిస్ట్ తుడిమెల్ల మల్లికార్జున్ తెలిపారు.

## వేములవాడ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**–కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూం మధు...**

**వేములవాడ , ఆగస్టు 02 (మన వార్త ప్రతినిధి నందు రావు)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల, డబుల్ బెడ్ రూమ్ పట్టాల పంపిణీ కార్యక్రమంలో శనివారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఇందిరమ్మ ఇల్లు (డబుల్ బెడ్ రూమ్స్) 12 వ వార్డ్ లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ తూం మధు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణేష్ ఇంద్రమ్మ కమిటీ సభ్యులు మున్సిపుల్ అధికారులు ప్రజలు లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**–గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వలన పరకాల పట్టణ అభివృద్ధి వెనుకబడింది...**

**ఆగస్టు02బీ హన్మకొండ జిల్లాబీ పరకాల పట్టణం (మన వార్త ప్రతినిధి రమేష్)** పరకాల మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. 19వ వార్డు పరిధిలోని పాత సిఎంఎస్ గోదాం వద్ద,14 వ వార్డు పరిధిలోని పాత మసీద్ వాడ, గంద్ర వాడలో జరుగుతున్న డ్రైనేజీ పనులను అధికారులతో కలిసి పరిశీలించి,పలు సూచనలు చేశారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల పట్టణం ముంపుకు గురి కాకుండా ప్రణాళికాబద్ధంగా అంచల వారిగా నగరాన్ని తలపించేలా సుందరీ కరణ చేసి అభివృద్ధి చేస్తానని అందుకు ప్రజల సహకారం అవసరమని అన్నారు.కొద్దిపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయం అవుతున్నాయని,ఒక ప్రణాళిక ప్రకారం మున్సిపాలిటిలో శానిటేషన్ వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి వ్యవస్థ ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.వర్షాలకు వచ్చే వరదకు అనుకూలంగా ప్రధానంగా నూతన డ్రైనేజీ పనులను ప్రారంభించామన్నారు.సుమారు 24 కోట్లతో పరకాల పట్టణ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేశామని, అభివృద్ధి పనులలో పట్టణ ప్రజలకు తాత్కాలికంగా ఇబ్బందులు కలగచ్చుగాని,భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

# చెరువుల సంరక్షణపై సమీక్ష సమావేశం



**-శాశ్వత పరిష్కారాలకు మార్గనిర్దేశం చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి...**

**-బండ చెరువులోకి మురుగునీరు చేరకుండా చర్యలు ప్రజారోగ్య పరిరక్షణకు కట్టుబాటు...**

**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 2 మన వార్త ప్రతినిధి అంతోని :**మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చెరువుల పరిరక్షణకు సంబంధించి కీలక సూచనలు చేశారు. బండ చెరువు సమస్యపై ఆందోళనపరిసర కాలనీల నుండి మురుగునీరు చెరువులోకి చేరడంతో అది దోమల పెంపక కేంద్రంగా మారిందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రజారోగ్యానికి ప్రమాదకరమని గుర్తించి, తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పైప్‌లైన్ అలైన్మెంట్ కోసం మార్గదర్శకాలుఅవసరమైన భూభాగం స్థానిక భూయజమానుల వద్ద ఉండటంతో, వారితో చర్చలు జరిపి అంగీకారం తీసుకోవాలని సూచించారు. ప్రపోజల్స్‌ను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలి అని ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చిన్న రాయునీ చెరువు వద్ద కొత్త వంతెనమేరకు అలుగు వంతెన నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ప్రాజెక్ట ప్రక్రియను వెంటనే ప్రారంభించాలంటూ అధికారులకు సూచించారు. సమావేశంలోపాల్గొన్న. ఇరిగేషన్ శాఖ డీఈ శ్రీ శుక్లజ్, ఏఈ శ్రీధర్, మణికంఠ బిఆర్ఎస్ నాయకులు అమీనుద్దీన్ ప్రతిభ, కృష్ణ కుమార్ లక్ష్మణరావు, పెద్ది రమేష్, సురేందర్ రెడ్డి, నాగరాజు, పీ.బీ. చారి తదితరులు చెరువులు మన పర్యావరణానికి ప్రాణాధారం. వాటిని శాశ్వతంగా సంరక్షించడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సమావేశంలో స్పష్టం చేశారు.

# ఇందిరాపార్క్ ధర్నాలో ఈటల రాజేందర్ గర్జన



**-బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసగిస్తోంది బిజెపి మాత్రమే న్యాయం చేస్తుంది...**

**-ప్రజలారా, మాటలు చెప్పేవాళ్లు ఎవరో, నెరవేర్చేవాళు ఎవరో గుర్తించండి ఈటల రాజేందర్‌లి...**

**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 2 మన వార్త ప్రతినిధి అంతోని** : ఇందిరాపార్క్ లో జరిగిన మహా ధర్నాలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా ఆక్షేపించారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తోందని, తెలంగాణలో నిజమైన సామాజిక న్యాయం చేయగలిగేది బిజెపి మాత్రమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌పై ఈటల రాజేందర్ విమర్శలు కామారెడ్డి వేదికగా ప్రకటించిన బీసీ డిక్లరేషన్ కేవలం మోసపూరితమని అభివర్ణించారు. బీఆర్ఎస్ పాలనలో బీసీ రిజర్వేషన్లు 23%కి పడిపోయినా, కాంగ్రెస్ మౌనం వహించిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఇప్పుడు మొసలికన్నీళ్లు కారుస్తున్నారని, ఓటమిని ఇప్పటికే అంగీకరించాడని వ్యాఖ్యానించారు. 2023 ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు, 66 హామీలు అమలు కాలేదని గుర్తుచేశారు. నెరవేరని హామీల జాబితా స్థానిక సంస్థల్లో 42 బీసీ రిజర్వేషన్లు కల్పించలేకపోవడం. బీసీ విద్యార్థులకు ఇచ్చిన ఫుల్ ఫీజు రీయింబర్స్‌మెంట్ హామీ అమలు కాలేదు. బీసీ యువతకు రూ. 10 లక్షల వడ్డీ లేని రుణాలు ఇవ్వలేకపోవడం. కల్లుగీత, మత్స్యకార, రజక ఫెడరేషన్లకు సహాయం అందించకపోవడం. పెన్షన్లు రూ. 2 వేల నుంచి 6 వేల వరకూ పెంచుతామని చెప్పి అమలు చేయకపోవడం. మహిళలకు రూ. 2,500 ప్రతి నెల అకౌంట్లలో జమ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం. రైతు భరోసా, కూలీలకు, ఆటోడ్రైవర్లకు సహాయం మాటలకే పరిమితం కావడం. బీసీ గణాంకాలపై వ్యాఖ్యలు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ చట్టబద్ధతలేని గణాంకాలపై ఆధారపడిందని విమర్శించారు. తమిళనాడు ఉదాహరణ చూపిస్తూ, ఆర్టికల్ 340 మరియు కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్ 1952 ప్రకారం సరైన కమిషన్ వేయాలని సూచించారు. బిజెపి వైపు ఈటల పిలుపు భారతదేశానికి మొట్టమొదటి ఓబీసీ ప్రధానమంత్రిని ఇచ్చిన ఘనత బిజెపిదేనని చెప్పారు. ప్రస్తుతం కేంద్ర కేబినెట్లో 27 మంది ఓబీసీ మంత్రులు ఉన్నారని గుర్తు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు మూడోసారి ప్రజల విశ్వాసం గెలుచుకున్నారు. తెలంగాణలో కూడా ఓబీసీ ముఖ్యమంత్రిని చేయాలనే బాధ్యత మాది అని హామీ ఇచ్చారు. ప్రజలకు పిలుపుకాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బీసీలకు న్యాయం చేయలేదు. రేవంత్ రెడ్డి మాటలు నమ్మకండి. మాటలు చెప్పేవాళుఎవరో, మాటలు నెరవేర్చేవాళ్లు ఎవరో గుర్తించండి. బిజెపి మాత్రమే సామాజిక న్యాయానికి హామీ ఇస్తుంది ఈటల రాజేందర్ అన్నారు.

# విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత




**-గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 500 మంది పేద విద్యార్థులకు సహాయం..**

**వాజేడు ఆగస్టు 2 మనవార్త**

విద్యార్థిని, విద్యార్థులు చదువుతోనే అభివృద్ధి చెందుతారని ఏజెన్సీ ప్రాంతంలోనీ నిరుపేద విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారు స్కూల్ బ్యాగ్స్, పెన్నులు, నోట్ పుస్తకాలు, పలకలు సుమారుగా 500 మంది విద్యార్థులకు అందజేశారు. వాజేడు మండలంలోని మోరుమూరు, బిజినేపల్లి, దూలపురం, ఇప్పగూడెం, గుమ్మడి దొడ్డి, చికుబెల్లి, చేరుకూరు, సారంగపురం, కడేకల్, కృష్ణాపురం, టెకులగూడెం, చంద్రుపట్ల, పెద్ద గొల్లగూడెం, పేరూరు, కొత్తూరు, చిన్న గొల్లగూడెం, ధర్మవరం , అయ్యవారిపేట గ్రామాలలోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు విద్యా సామాగ్రి చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులు మండల ఎంఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం చాలా అభినందనీయమనీ, సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది జి.యస్.యస్ ప్రతినిధులు ముర్రం రాజేష్, కంతి ముత్తయ్య, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం ఘనంగా చిన్న రాయునీ చెరువు కట్ట వద్ద మొక్కలు నాటిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**-పచ్చని తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం...**

**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 2 మన వార్త ప్రతినిధి అంతోని:** అల్వాల్ డివిజన్ పరిధిలోని చిన్న రాయుని చెరువు కట్ట వద్ద ఈ రోజు వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, హార్టికల్చర్ మేనేజర్ ప్రవీణ, స్థానిక కాలనీవాసులు, నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ. పచ్చని తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలి. మొక్కలు నాటి వాటిని సంరక్షించడం మన బాధ్యత. ఈరోజు నాటిన మొక్కలు రేపటి తరానికి ఉపయోగకరంగా మారతాయి" అని పేర్కొన్నారు. వన మహోత్సవం భాగంగా పెద్ద ఎత్తున మొక్కల నాటకం పర్యావరణ పరిరక్షణపై ప్రజలలో అవగాహన కల్పన ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు భోగ విష్ణుమూర్తి కాలనీవాసులు లక్ష్మణరావు, పెద్ది రమేష్, సురేందర్ రెడ్డి, నాగరాజు, పి.బి. చారి బిఆర్ఎస్ నాయకులు మురుగేష్, తోట నరేందర్ రెడ్డి, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, సురేందర్ రెడ్డి, శరణగిరి, యాదగిరి గౌడ్, సర్వేనరేష్, సురేష్, అరుణ్, రెహమత్, ఆరీష్, లోకేష్, మహేష్, శోభ వీణ, నరసమ్మ మహిళలు, యువత, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పర్యావరణ పరిరక్షణ దిశగా ఈ వన మహోత్సవం మరో శుభారంభంగా నిలిచింది. చెట్లు నాటి వాటిని సంరక్షించడం ద్వారా రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించగలమని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు

# గంజాయి వ్యాపారం నిర్వహిస్తున్న మహిళ అరెస్ట్



**జహీరాబాద్, ఆగష్టు 2 (మన వార్త):** అక్రమంగా గంజాయి వ్యాపారం నిర్వహిస్తున్న ఓ మహిళను అరెస్టు చేసినట్లు కోహీర్ ఎస్ఐ టి నరేష్ ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ పురపాలక సంఘ కేంద్రం బార్వాడి ప్రాంతంలో ఖనీజ్ ఫాతిమా అనే మహిళ గంజాయి వ్యాపారం నిర్వహిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు కోహీర్ ఎస్ఐ తన సిబ్బందితో దాడి చేశారు. నిందితురాలు వద్ద ఒక కిలో గంజాయి విత్తనాలు, 20 గ్రాముల ఎండు గంజాయి, ఇంటి ఆవరణలో ఒక గంజాయి మొక్కను స్వాదీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. నిందితురాలి పై కేసు నమోదు చేసి జైలుకు తరలించినట్లు పేర్కొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన





**కీసర ఆగస్టు 02( మన వార్త ప్రతినిధి)** కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య లోపానికి కారణమయ్యే డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాల కోసం కృషి చేస్తున్నామని దమ్మాయిగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్ప రామారావు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ నాలుగో వార్డు ఇందిరమ్మ కాలనీలో మార్కెట్ యార్డ్ దగ్గర కేఎల్ఆర్ వాటర్ ఫిల్టర్ నుంచి సైదులు ఇల్లు వరకు 5లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు బండ్లగూడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గండి యాదగిరి గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముప్పా రామారావు మాట్లాడుతూ దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. మరిన్ని నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏనుగు సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ దమ్మాయిగూడ మాజీ ఉపాధ్యక్షులు గోవింద్ సింగ్, 4వ వార్డ్ కాంటెస్ట్ కౌన్సిలర్ దిలీప్ కుమార్, బి బ్లాక్ ప్రెసిడెంట్ ఈగశ్వేత, మాజీ వార్డ్ మెంబర్ బత్తుల సునీత సైదులు, మాజీ వార్డ్ మెంబర్ మణిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బజరంగ్ లాల్, కిషన్ సింగ్, 1వ వార్డ్ కాంటెస్ట్ కౌన్సిలర్ శ్రీను, కొత్త రాజేశ్ గౌడ్, పోలు సాయి గౌడ్, వేణు గోపాల్ రెడ్డి, 4వ వార్డ్ మహిళా ప్రెసిడెంట్ బాలమణి, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు తల్లిపాలే అమృతం అంగన్వాడి టీచర్ ఎల్ కళావతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 2( మనవార్త ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ మధుర బస్తి సెక్టార్ రామా టాకీస్ ఫోర్త్ సెంటర్ అంగన్వాడీ టీచర్ కళావతి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు ఒకటి నుండి ఏడు వరకు జరుపుకుంటారని అన్నారు బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రు పాలు. పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం అని అమ్మపాలు బిడ్డకు మొదటి వ్యాక్సిన్. అమృతం నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని ప్రకృతి సిద్ధంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయన్నారు తల్లి పాలల్లో వివిధ రకాల పోషకాలు ఉంటాయని శిశువు పెరుగుదలకు ఉపకరిస్తాయి అన్నారు మరియు తల్లిపాల విశిష్టత గురించి తల్లులకు అవగాహన కల్పించడం మరియు ఇమినైజేషన్ హ్యాండ్ వాష్ మరియు పరిసరాల పరిశుభ్రత గురించి తల్లులకు బస్తీలో నీ వాసులకు అవగాహన కలిగిస్తూ ర్యాలీ తీయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భవాని ఆశా వర్కర్లు కృప నాగమణి. అంగన్వాడీ టీచర్ యల్ కళావతి. నాగమణి బస్తీ పెద్దలు పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

# సీసీటీవీ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించిన ఎస్పీ



**-సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం-ఎస్పీ డివి శ్రీనివాసరావు.....**

**-నిఘా నీడలో తూప్రాన్ మున్సిపాలిటీ....**

**తూప్రాన్ ఆగస్టు 2 (మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అదనపు ఎస్పీ మహేందర్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం పిఎస్ ప్రాంగణంలో ఎస్పీ అదనపు ఎస్పీలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. సీసీటీవీ పర్యవేక్షణలో గ్రామాలు, పట్టణాలు, మున్సిపాలిటీలలో నివసించే ప్రజలు నిర్భయంగా ఉండొచ్చు అన్నారు. ఒక్క సీసీటీవీ 100 మంది పోలీసులతో సమానమని ఎస్పీ తెలిపారు. దొంగతనాలు, నేరాలు, గంజాయి, డ్రగ్స్, పేకాట వంటి నిర్మూలనకు సీసీటీవీలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. అనంతరం హిమాంపూర్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల సెంటర్ ను ఎస్పీ డివి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి మహేందర్, తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, సీఐలు రంగ కృష్ణ గౌడ్, వెంకట రాజు గౌడ్, జాన్ రెడ్డి, ఎస్సైలు శివానందం, సుభాష్ గౌడ్, జ్యోతి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**-హనుమకొండలోని సాంఘిక సంక్షేమ బాలుర, బాలికల వసతి గృహాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...**

**హనుమకొండ ఆగస్టు02(మనవార్త ప్రతినిధి ):** హాస్టల్స్ విద్యార్థులకు నాణ్యమైన, మెనూ ప్రకారం భోజనం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ గాంధీనగర్ టీవీ టవర్ సమీపంలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల వసతిగృహం (బి), హనుమకొండ బాలసముద్రంలోని బాలికల కళాశాల వసతి గృహం (ఏ)ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాలకు సంబంధించిన వివిధ రకాల రిజిస్టర్లను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య, వారి హాజరు శాతం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ లలో ఉన్న కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులను పరిశీలించారు. విద్యార్థులకు ఏయే రోజులలో ఆహార పదార్థాలను అందించాలని తెలియజేసే మెనూ చార్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహ కార్యాలయాలు, కిచెన్, స్టోర్ రూమ్ లను పరిశీలించిన కలెక్టర్ డైనింగ్ హాలులో విద్యార్థుల కోసం వండిన భోజన పదార్థాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వసతి గృహాలకు సంబంధించిన వివరాలను సంబంధిత హాస్టల్ వార్డెన్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, తాజా కూరగాయలనే వంటలలో వినియోగించాలన్నారు. హాస్టల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరును అందించాలన్నారు. మెడికల్ క్యాంపులు నిర్వహించినప్పుడు విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను నమోదు చేయాలన్నారు. హాస్టల్స్ లో రోజు అటెండెన్స్ తో పాటు వివిధ రికార్డుల నిర్వహణ తప్పనిసరిగా చేయాలన్నారు. హాస్టల్స్ లో సిబ్బంది ఒకరు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ వెల్ఫేర్ డిడి నిర్మల, ఏఎస్ డబ్ల్యూఓ కృష్ణ, వార్డెన్లు రవికుమార్, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఉద్యోగుల్లా ప్రభుత్వ అధికారులు



**-వై నరోత్తం ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్....**

**జహీరాబాద్, ఆగష్టు 2 (మన వార్త):** నీటి పారుదల అధికారులు, రోడ్లు భవనాల అధికారుల వాలకం రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఉద్యోగుల్లా కనపడుతుందని రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై నారోత్తం ఆరోపించారు. శనివారం మధ్యాహ్నం నరోత్తం తన వ్యక్తిగత కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ అధికారుల తీరు అధికార పార్టీ నాయకుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఉద్యోగుల్లా మారుతోందని విమర్శించారు. జహీరాబాద్ నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ మాయ నడుస్తుందని బయటి వ్యక్తులు వచ్చి భూములు కొని, స్థానిక ప్రాంత జలవనరులు, వాగులు నాళాలు మూసేస్తు వరద నీరు పారేందుకు దారి లేకుండా చేస్తున్నారని అన్నారు. ఇలాంటి చర్యలను అరికట్టే బాధ్యత గల అధికారులు చోద్యం చూస్తూ అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారని ఎద్దేవ చేశారు. జహీరాబాద్ బైపాస్ నుండి భరత్ నగర్, అల్గోల్ వైపు ఉన్న రోడ్డు పై కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్లు భవనాల శాఖ అధికారులు కల్వర్టు కట్టారు కానీ, కల్వర్టు కింది నుండి వచ్చే నీటి ప్రవాహాన్ని నిలుపుతూ, కల్వర్టు కు అడ్డంగా రియల్ వ్యాపారులు గోడ నిర్మించారని అన్నారు. గోడ నిర్మించిన వారిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నరోత్తం ప్రశ్నించారు. ఎఫ్టిఎల్ సర్వే చేయించాలని, చెరువుల కబ్జాల ను అరికట్టాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకుల అండతో రియల్ వ్యాపారులు అక్రమానికి పాల్పడుతున్నారని, అక్రమార్కులకు వత్తాసు పలకుండా, అధికారులు ప్రజాహితం కొరకు పని చెయ్యాలని సూచించారు. నిర్మించిన అడ్డు గోడ తో చుట్టు ప్రక్కల ప్రాంతాలు నీట మునిగే ప్రమాదం ఉందన్నారు. అదే రోడ్డులో గతంలో నిర్మించిన కల్వర్టు శిథిలావస్థలో ఉందని, కల్వర్టు పక్కన భద్రత గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో శివకుమార్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, డి మాణిక్ ప్రభు గౌడ్, ఈశ్వరప్ప, విష్ణువర్ధన్ రెడ్డి, నరసింహా రెడ్డి, విఠల్, ప్రేమ్ కుమార్, తదితరులు ఉన్నారు.

## ఉప సభాపతి రామచంద్రనాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సభావత్ రామచంద్రనాయక్



**నిజాంపేట్, ఆగస్టు 2(మన వార్త ప్రతినిధి రాజు)**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఉప సభాపతి డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ ని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సభావత్ రామచంద్రనాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం రాజధాని హైదరాబాద్ బంజారా భవన్ లో తెలంగాణ అర్చకుల నూతన కార్యవర్గ నిర్వహించిన సమావేశానికి ఉపసభాపతి రామ్ చంద్రునాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు రామచంద్రనాయక్ మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా అంకితభావంతో అటు పార్టీని ఇటు బంజారా నాయకుల సంస్కృతి, సాంప్రదాయ, ఆచార వివరాలను, కట్టుబాట్లను , మరువద్దంటూ జాతి కోసం మరియు బంజారా కమ్యూనిటీ హాల్ సేవాలాల్ ఆలయ కమిటీ కోసం నిరంతరం కృషి చేస్తున్న విషయాన్ని గుర్తించి సభావాత్ రామచంద్రనాయక్ ని అభినందిస్తూ గౌరవపదంగా బహుమతి బహుకరించారు. పార్టీ కోసం, ప్రజల కోసం , జాతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వారికి పార్టీ గుర్తించి తగిన గుర్తింపు తప్పక లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మాజీ మంత్రివర్యులు బంజారా గాంధీ రవీందర్ నాయక్, తెలంగాణ సంస్కృతిక సారథి గద్దర్ కూతురు వెన్నెల , లంబడి పోరాట హక్కుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు మరియు ఎస్టి కమిషనర్ నెంబర్ బలరాం నాయక్,ఆల్ ఇండియా బంజారా సంగం జాతీయ అధ్యక్షులు జగన్ నాయక్ మరియు తెలంగాణ బంజారా అర్చకుల సంఘం గౌరవ అధ్యక్షులు బోజు మహారాజ్ , నిత్య బాల బ్రహ్మచారి ములుగు పిఠాధిపతి కిషన్ మహారాజ్, దుర్గా దాస్ మహారాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సాయి ఆశ్రమానికి సామాగ్రి అందజేత..



**జమ్మికుంట, ఆగస్టు 02( మన వార్త ప్రతినిధి):** సాయి మానసిక దివ్యంగా విద్యార్థుల ప్రత్యేక పాఠశాలకురూప కంటి ఆసుపత్రి కంటి వైద్యులు చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సామాగ్రి అందజేశారు. డాక్టర్ తన75వ పుట్టినరోజు సందర్భంగా సాయి మానసిక దివ్యంగుల పాఠశాలకు రూ 25 వేల విలువగల ఏకక్రికల్,నల్లాలు, ఫ్రెష్ డోర్స్,వెస్టన్ బేషన్స్, ఆశీర్వాద్ పైప్స్ సామాగ్రినిఆశ్రమ వ్యవస్థాపకులుసూత్రపు బుచ్చి రాములు అందజేశారు. ఆశ్రమంలో గల దివ్యాంగ విద్యార్థులకు శిక్షణ ఇచ్చే ప్రత్యేక ఉపాధ్యాయులకు తదితర సిబ్బందికి ఒక అరగంట పాటు దివ్యాంగ విద్యార్థులు ఏ కారణాల చేత జన్మిస్తారు, జన్మించిన తర్వాత ఏం చేయాలి, వాళ్లకి ఎలాంటి శిక్షణ ఇవ్వాలి, అందులో తల్లిదండ్రుల పాత్ర, స్పెషల్ టీచర్స్ పాత్ర,, సైక్రియాటిస్ట్ పాత్ర,,ఫియోతెరపిస్ట్ పాత్ర, స్పీచ్ తెరపిస్ట్ పాత్ర, సమాజం యొక్కపాత్ర గురించి ఆశ్రమంలో గల సిబ్బందికి డాక్టర్ విపులంగా వివరించారు. డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ని ఆశ్రమ సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## తల్లులు డాక్టర్లు ఇచ్చే సూచనలు తప్పక పాటించాలి



**-డిఎంహెచ్ఓ డా. అప్పయ్య..**

**హనుమకొండ ఆగస్టు 02(మనవార్త ప్రతినిధి ):** తల్లిపాల ప్రాముఖ్యతపై, పాలిచ్చే సరైన విధానం పై గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు అవగాహన కలిగించాలని, అలాగే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు ఇచ్చే సూచనలను తల్లులు పాటించాలని హనుమకొండడిఎంహెచ్ఓ డాక్టర్ ఎ. అప్పయ్య సూచించారుప్రతి సంవత్సరం తల్లిపాల ప్రాముఖ్యతపై ఒకటి ఆగస్టు నుండి ఏడు ఆగస్టు వరకు నిర్వహించడం జరుగుతున్నదనారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి జిఎంహెచ్ హనుమకొండ నందు తల్లిపాల వారోత్సవాల పై వైద్య ఆరోగ్యశాఖ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ,సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సదస్సులో గర్భిణీ స్త్రీలు ,పాలిచ్చే తల్లులు , మరియు నర్సింగ్ విద్యార్థులు,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు సూపర్వైజర్లు పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ తల్లిపాల వలన బిడ్డకు తల్లికి మధ్య అనుబంధం పెరుగుతుంది అని,తల్లిపాలు బిడ్డ త్రాగడం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని,ఎదుగుదల సరిగా ఉంటుంది అని తెలిపారు. ఏ న్ మ్,ఆశ లు గృహ సందర్శన లేదా చెకప్ కు వచ్చినప్పుడు తగు సలహాలు సూచనలు, పాలు త్రాగించే సరి అయిన పద్ధతిని నేర్పించాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ తల్లి బిడ్డకు ప్రసవంచిన మొదటి గంటలో మురు పాలు తప్పకుండా పట్టించాలని,ప్రతి బిడ్డ తన తల్లిపాలు తాగే హక్కును పొందటట్లు చూడాలని అన్నారు. తప్పనిసరిగా తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలుసుకొని బిడ్డకు ముర్రుపాలు అందిటట్లు చూడాలని సూచించారు. ఆసుపత్రిలో ఉన్న సమయంలో నేర్పించే సరి అయిన విధానం , భంగిమలను పాటించాలన్నారు. బిడ్డకు మొదటి సంవత్సరం వచ్చేవరకు తప్పనిసరిగా కేవలం తల్లిపాలు పట్టించాలని తద్వారా బిడ్డలు పోషణలోపం ఏర్పడకుండా ఉంటుందన్నారుపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సుభాష్ వివిధ అంశాలను సవివరంగా వివరించారు. అనిత రెడ్డి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ మరియు పాలిచ్చే తల్లులు డాక్టర్లు మరియు సిబ్బంది అందించే సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. ఈ సదస్సులో సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, కాకతీయ యూనివర్సిటీ పాలకమండ సభ్యులు శ్రీమతి అనితా రెడ్డి, ఇమ్యూనైజేషన్ అధికారి, డా. మహేందర్ ,డా. సుభాష్,సిడిపిఓ శ్రీమతి విశ్వజ,డా. గీత, డెమో అశోక్ రెడ్డి,పోషన అభియాన్ బృందం , హనుమకొండ మండల అంగన్వాడీ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ఉదారత చాటుకున్న హన్మకొండ ట్రాఫిక్ సీఐ సీత రెడ్డి



**హనుమకొండ ఆగస్టు 02(మనవార్త ప్రతినిధి):** హన్మకొండ జిల్లా పబ్లిక్ గార్డెన్ వద్ద రోడ్ చాలా గుంతలు పడటం తో వాహనదారులకు ఇబ్బంది అవుతుందటం తో కాంక్రిట్ రెడీ మిక్స్ తెప్పించి తనే స్వయంగా గుంటలు పుడ్చడం జరిగింది అందుకు గాను ఇలాంటి మంచి పని చేస్తున్నందుకు వాహనదారులు ట్రాఫిక్ సీఐ సీతా రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసారు.

## మహిళలకు ప్రత్యేకంగా జిమ్ ఏర్పాటుకు స్థల పరిశీలన...



**- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...**

**జమ్మికుంట, ఆగస్టు 02( మన వార్త ప్రతినిధి):** నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి ఆరోగ్యమే మహా భాగ్యం అన్న స్థాయిలో జమ్మికుంట మున్సిపాలిటీ ముందడుగు వేస్తున్నదని,అందులో భాగంగానే 100 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల పక్కన మహిళలకు ప్రత్యేక జిమ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అయిదు జిమ్ములను మరమత్తులకు, మరియు మహిళలకు ప్రత్యేక జిమ్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, వారు ఆమోదించినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని, వాకర్స్ కు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అయిదు జిమ్ములకు టెండర్లు పిలిచి, వాటి పనులు ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపల్ బీ .రమేష్, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈలు నరేష్, వికాస్,ఈ ఈ శ్రీకాంత్ తో పాటు తదితరులుహాహాపాల్గొన్నారు.

## లైంగిక వేధింపులు ఉంటే ఇంటర్నల్ కమిటీలో ఫిర్యాదు చేయవచ్చు




**హాసన్ పర్తి ఆగస్టు 02(మనవార్త ప్రతినిధి):** మహిళా శిశు సంక్షేమ శాఖ హనుమకొండ జిల్లా జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు జిల్లా మహిళా సాధికారత కేంద్రం అధ్వర్యంలో ఎంపిడిఓ ఆఫీస్ హాసన్ పర్తి నందు పని ప్రదేశంలో మహిళల పై లైంగిక వేదింపుల నివారణ చట్టం పై అవగాహన కార్యక్రమ నిర్వహించారు జిల్లా మిషన్ కోఆర్డినేటర్ కళ్యాణి మహిళలకు పని ప్రదేశంలో ఏమైనా లైంగిక వేదింపులు వుంటే ఇంటర్నల్ కమిటీ లో పిర్యాదు చేయవచ్చు నని మహిళలకు పని ప్రదేశంలో వారు స్వేచ్చగా పని చేయాలని వారికి భద్రత కల్పించడం కొరకు కమిటీని ఎంపిడిఓ ఆఫీస్ ఇంటర్నల్ కమిటీని ఏర్పాటు చేయాలని ఏ మహిలకైన పని ప్రదేశం లో లైంగిక వేధింపుల వుంటే వారు కమిటీ కి పిర్యాదు చేయవచ్చు, కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ షీ - బాక్స్ పోర్టల్ నీ ఏర్పాటు చేసిందని పని ప్రదేశరో మహిళలకు వేధింపుల పైన ఈ పోర్టల్ లో ఈమెయిల్ ఐడి, ఫోన్ నెంబర్ తో పిర్యాదు చేయవచ్చు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవి,ఎంపీ ఓ కరుణకర్ రెడ్డి, ఏపీఓ విజయ లక్ష్మి,డి ఎం సి - కళ్యాణి,జి ఎస్ స్వర్ణ లత కార్యాలయ సిబ్బందిహా పాల్గొన్నారు.

# 20వ విడత పిఎం కిసాన్ నిధుల విడుదల...



**రామాయంపేట ఆగస్టు 2 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
మెదక్ జిల్లారామాయంపేట ప్రధాన మంత్రివర్యులు శ్రీ నరేంద్ర మోడీ గారి చేతుల మీదుగా 20వ విడత పిఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమం వారణాసిలో ఈరోజు ఉదయం ప్రారంభించడం జరిగింది, రైతులను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని రామాయంపేట రైతువేదిక నందు రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రదర్శింపబడడం జరిగింది, సంచాలకులు రాజ్ఈ సందర్భంగా ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ రామయంపేట డివిజన్ వ్యాప్తంగా 20వ విడత పిఎం కిసాన్ నిధులు 21 263 మంది రైతులకు 2000 రూపాయల చొప్పున సుమారుగా 4.25 కోట్ల నిధులు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ విధానం ద్వారా వారి ఖాతాల్లో జమ చేయడం జరిగింది, జనవరి 31 2019 లోపు పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండి పీఎం కిసాన్ మార్గదర్శకాలను అనుసరించి అర్హత కలిగిన ప్రతి రైతుకు సంవత్సరంలో మూడు విడుతలగా 2000 చొప్పున ప్రతి రైతు కుటుంబానికి 6000 రూపాయల డబ్బులు నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం జరిగింది ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం చిన్న సన్నకారు రైతులకు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం ఎరువులకు పురుగు మందుల కొనుగోలుకు సాగు సంబంధ ఇతర అవసరాలకు ఉపయోగపడే విధంగా ఎవరిపైన ఆధారపడకుండా అత్యంత పారదర్శకంగా రైతుల యొక్క ఖాతాల్లో నేరుగా డబ్బులు వేయడం వలన రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు నారాయణతో పాటు వ్యవసాయ విసిరి అధికారులు శ్రీనివాస్, సాయి కృష్ణ, సందీప్, ప్రవీణ్ కుమార్ లతోపాటు పిఎసిఎస్ కార్యనిర్వహణ అధికారి నర్సింలు తోపాటు కోనాపూర్ సొసైటీ పరిధి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఆర్ పాఠశాలలో స్నేహితుల దినోత్సవ వేడుకలు..



**మల్యాల, ఆగష్టు 02(మన వార్త ప్రతినిధి):**
మల్యాల మండల కేంద్రంలోని ఎస్ జి ఆర్ పాఠశాలలో ముందస్తుగా స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు స్నేహితుల బ్యాండును ధరించి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ బొడ్ల అనిల్ స్నేహితుల దినోత్సవం యొక్క విశిష్టతను, స్నేహం యొక్క ఆవశ్యకతను, గొప్పతనాన్ని ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల బృందం పాల్గొన్నారు.

# కరీంనగర్ నగరపాలక సంస్థ అధికారులు పై చర్యలు తీసుకోండి..



**-ఓల్డ్ గ్రామ పంచాయితీ పేరు మీద నిర్మాణం అనామతులు ఇచ్చిన వారిపై కేసులుబాపెట్టండి....**
**కరీంనగర్,ఆగస్టు02 (మన వార్త ప్రతినిధి):**
విలీనమైన గ్రామ పంచాయితీల్లో ఖాళీ జాగలకు ఇంటి నెంబర్లు ఇచ్చిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలోఆడిసనల్ కమీషనర్ కు వినతిపత్రం అందించారు. అనంతరం ఏ ఐ ఎఫ్ బీ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కోమటి రెడ్డి తేజ్ దీప్ రెడ్డి, బండారి శేఖర్ లు మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థలో విలీనమైన రేకుర్తి, తీగలాగుత్తపల్లి, ఆరెపల్లి, అల్గునూర్, సదాశివపల్లి, పద్మనగర్ వాళ్ళంపాడ్ తదితర గ్రామాలల్లో ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములల్లో ఓల్డ్ గ్రామ పంచాయితీ పేరుతో నిర్మాణం అనుమతులు తీసుకున్న వారికీ ఇంటి నెంబర్లు ఇచ్చినా అధికారులపై ఉద్యోగం నుండి రిమూవ్ చేయాలనీ డిమాండ్ చేశారు. ఇంటి నెంబర్ కోసం సెల్ఫ్ అసెస్ మెంట్ కింద దరఖాస్తూ పెట్టితే ఎలాంటి ఎంక్వారీ చేయకుండా ఇంటి నెంబర్ ఇచ్చిన అధికారులను పక్కకు పెట్టడం సరింది కాదని విమర్శించారు.రేకుర్తిలో 1002 ఇంటి నెంబర్లు అక్రమంగా ఇచ్చారని పత్రికల్లో వస్తుంది మరి అక్రమంగా ఇచ్చిన అధికారుల గురించి ఎందుకు చర్యలు తీసుకోవదంలేదని ప్రశ్నించారు. నగరపాలక సంస్థలో విలీనమైన గ్రామాల ఓల్డ్ గ్రామ పంచాయితీ బుక్ లు ఎక్కడివి, వాటిమీద సంతాలు ఎవ్వరు పెట్టారు, రబ్బర్ స్టాంపు ఎక్కడివి అనేది ఎంక్వారీ చేయాలనీ డిమాండ్ చేసారు. ఇంటి నెంబర్ లు రద్దు చేస్తే చాలా మంది పేదలు,అమాయకులు నష్టపోతారని గుర్తుచేసారు. అక్రమా పద్ధతిలో ఇచ్చిన ఇంటి నెంబర్ లపై సమగ్ర విచారణ చేయాలనీ డిమాండ్ చేశారు.ఇందులో పేదలు అమాయకులు నష్టపోతే మాత్రం అల్ ఇండియా పార్టీ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి ప్రశాంత్ కుమార్,బద్రి నేత , విద్యార్థి సంగం రాష్ట్ర కన్వినర్ జావిద్ జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ తదిబితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేఘారెడ్డిని కలిసిన రజక సంఘం సభ్యులు..



**శ్రీరంగాపురం, ఆగస్టు 2 ( మన వార్త ప్రతినిధి):**
శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో జరిగిన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డిని మండల రజక సంఘం సభ్యులు కలిసి వారి సమస్యలను వినతివత్రం రూపంలో ఎమ్మెల్యేకు విన్నవించారు.ప్రధానంగా మండల కేంద్రంలో రజకులకు బట్టలు ఉతుక్కోవడానికి ధోబి ఘాట్ నిర్మాణం,అదేవిధంగా రజక సంఘం కమ్యూనిటీ భవనాన్ని నిర్మించాలని వారు తమ సమస్యలను విన్నవించారు. ఈ సమస్యల పట్ల ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే ఈ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు,వనపర్తి జిల్లా రజక యువజన అధ్యక్షుడు సిట్టిరాజుల శివ,కాంగ్రెస్ నాయకులు వాయిద్దీన్ మరియు రజక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్: ప్రిన్సిపల్ ఏ శ్రీలత




**గంభీరావుపేట జూలై 2 మన వార్త ప్రతినిధి..**
గంభీరావుపేట మండల కేంద్రంలోనితెలంగాణ మోడల్ స్కూల్ దమ్మన్నపేట్ లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు మరియు ఇంటర్ మొదటి సంవత్సరం లో ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశం పొందడానికి సోమవారం రోజు స్పాట్ అడ్మిషన్స్ సౌకర్యం కల్పించ బడిందని పాఠశాల ప్రిన్సిపాల్ ఏ శ్రీలత తెలిపారు. ఆసక్తి గల వారు సోమవారం రోజు పాఠశాలలో సంప్రదించి స్పాట్ అడ్మిషన్స్ పొందవచ్చుని ప్రిన్సిపాల్ తెలిపారు.ఇట్టి అవకాశాన్ని మండలం లోని అన్ని గ్రామాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.


# శంకరపట్నంలో నేడు మంత్రుల పర్యటన



**-కార్యకర్తలు బారీ సంఖ్యలో హాజరు కావాలి: బస్వయ్య గౌడ్...**
**శంకరపట్నం:ఆగస్ట్02(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలంలో నేడు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ తెలిపారు.శంకరపట్నం మండలంలోని కేశవపట్నం పరిధిలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,పౌర సరఫరాల శాఖ మంత్రి భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,బీసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు జిల్లా అధికారులు పాల్గొని ఆదివారం కొత్త రేషన్ కార్డులు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తారని తెలిపారు.లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

# భద్రాద్రి జిల్లాకు రాష్ట్ర స్థాయి సంపూర్ణత అభియాన్ అవార్డు

**-గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్...**
**ఆగస్టు02 (మన వార్త ప్రతినిధి)** వెనుకబడిన జిల్లాల ప్రగతికి కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ తీసుకొచ్చిన సంపూర్ణత అభియాన్



కార్యక్రమంలో అభివృద్ధి సూచికలన్నింటినీ సమర్థంగా సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా రాజ్ భవన్‌లో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలోరాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కు అవార్డు ప్రధానం చేశారు. నీతి అయోగ్ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిలో భాగంగా విద్య, ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతులు, సామాజిక సంక్షేమం వంటి ఆరు ముఖ్య సూచికలపై 100 శాతం అభివృద్ధి లక్ష్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమం చేపట్టబడింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈ ఆరు సూచికలలో మూడు సూచికలపై శాతం సంపూర్ణత సాధించి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అంతేకాక, గుండాల మండలం బ్లాక్ స్థాయిలో ఐదు సూచికలను విజయవంతంగా పూర్తి చేసి ఆకాంక్షిత బ్లాక్‌లలో అగ్రస్థానంలో నిలిచింది. నీతి ఆయోగ్ అధికారి బృందాలు చేసిన సమీక్షల ఆధారంగా జిల్లా స్థాయిలో భద్రాద్రి కొత్తగూడెం ను అవార్డు కోసం ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం జిల్లాలోని అధికార యంత్రాంగం, మండల అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది మరియు ప్రజల చొరవకు గుర్తింపుగా నిలిచింది అని అన్నారు. ప్రతి గ్రామానికీ అభివృద్ధి కల్పించాలన్న సంకల్పంతో అన్ని శాఖలు సమన్వయంతో పని చేశాయి అని, ప్రతి సూచికపై కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు.ఈ అవార్డు మాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. అభివృద్ధిలో స్థిరత్వం ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం. ముందుగానే ప్రణాళికలు రూపొందించి, సమర్థవంతంగా అమలు చేస్తే మరింత ప్రగతి సాధించవచ్చు అన్నారు.భవిష్యత్తులో జిల్లా మరిన్ని రంగాల్లో ఆదర్శంగా నిలబడేలా చర్యలు కొనసాగుతాయని కలెక్టర్‌హా తెలిపారు.

# లోతట్టు ప్రాంతాలు నీట మునగకుండా పలు చర్యలు...



**-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్....**
**జమ్మికుంట,ఆగస్టు02 (మన వార్త ప్రతినిధి)** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో గల లోతట్టు ప్రాంతాలు హౌసింగ్ బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ, కృష్ణ కాలనీ లాంటి పలు కాలనీలలో నీటి ఉధృతి పెరిగినప్పుడు ఏర్పడ్డ చెత్తను 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శనివారం ముందస్తుగా చెత్తను తొలగించినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ జమ్మికుంట, ఆబాదీ జమ్మికుంట పోయే మార్గంలో గల రోడ్ మత్తడి కాల్వ ను చెట్ల పొదలు తొలిగించి శుభ్రం చేయడం జరిగినది. గతంలో ఏర్పడ్డ చెత్త వల్ల లోతట్టు ప్రాంతాలకు అధిక వర్షం వచ్చినప్పుడు చాలా ఇండ్లు నీట మునుగుతున్నాయని ఆయన అన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని అందులోని చెత్తను తొలగించే పనులు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో నీరు చేరకుండా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ ఈ లు నరేష్ , వికాస్ ,ఈ ఈ శ్రీకాంత్ , సానిటరీ ఇనస్పెక్టర్ సదానందం , ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అనుసంధానభాషగా హిందీని కాదనలేం...




భాషాప్రయుక్త రాష్ట్రాలు ఉనికిలోకి వచ్చిన తర్వాత, మన దేశంలో ఆయా భాషల చరిత్ర%-%వికాసం తదితర అంశాల పట్ల ఆసక్తి పెరిగింది. వివిధ భాషల పరస్పర అనువాదాలతో భారతీయ సాహిత్యం విస్తరించింది. కాలక్రమంలో పాలనా సౌలభ్యం దృష్ట్యా ఉత్తరాది, తదితర రాష్ట్రాల విభజన మరోమారు జరిగింది. అయినా ఉమ్మడిగా ఉండి విడిపోయిన రాష్ట్రాల భాష మాత్రం ఒకటిగానే ఉంది. ఇక కొన్ని రాష్ట్రాలలో అక్కడి భాషాభిమానం రాజకీయాల మూలాన దురభిమానానికి దారితీసింది (ఉదాహరణకు తమిళనాడు). కేరళ, కర్ణాటక రాష్ట్రాలు తమ భాషాభిమానాన్ని రాజకీయంగా చాటుకుంటున్నాయి. తెలుగునాట మాత్రమే ఉదారవాద చరిత్ర వల్ల ఇంగ్లీష్ మోజులో మాతృభాష ఉనికికి ప్రమాదం ఏర్పడింది. ప్రస్తుతం దేశంలో త్రిభాషా సూత్రం అమలులో ఉన్నందువల్ల రెండో భాషగా హిందీ బోధన పట్ల వివాదం చోటుచేసుకొంది. ఇంగ్లీషుతో పాటు హిందీ ఒక అనుసంధాన భాషగా ఆరు, ఏడు దశాబ్దాలుగా దేశమంతా వ్యాపించిన తరువాత, ఇప్పుడు కొన్ని రాష్ట్రాలు తమ విద్యాలయాల్లో హిందీని రెండో భాషగా వ్యతిరేకిస్తున్నాయి.రాజ్యాంగరీత్యా హిందీ 'రాజ్యభాష'గా అమల్లోకి వచ్చిన తర్వాత కూడా, ఇంగ్లీషుతో పాటు మిగతా 22 భారతీయ భాషలను సమానస్థాయిగా జాతీయ భాషలుగా ఆమోదిస్తున్నారు. అయితే కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ల అత్యుత్సాహ ప్రకటనల వల్ల ఇతర భాషలపై హిందీ పెత్తనం వహిస్తున్నదనే భావన బలపడుతున్నది. అధికార రాజకీయాల వివాదాల మధ్య హిందీ బోధన మరోసారి చర్చనీయాంశంగా మారిపోయింది. హిందీ భాషా రాష్ట్రాలు త్రిభాషా బోధన విషయంలో మాతృభాష హిందీతో పాటు ఇంగ్లీషు, సంస్కృతం తప్ప దక్షిణాది భాషలను బోధించడం లేదు. ఆచరణలో హిందీ భాషీయులకు ఇతర భారతీయ భాషలను నేర్చుకోవాలనే ఉత్సాహం లేదు. పైగా దక్షిణాది భాషల పట్ల ఒక అంతర్గత చులకన భావం హిందీని వ్యతిరేకించే వాతావరణాన్ని రాజకీయంగా పెంచి పోషించింది. భాషాపరమైన రాజకీయాలు, ఇష్టాయిష్టాలను పక్కన పెడితే, జనబాహుళ్యంలో హిందీకి ఉన్న వాడుకను తక్కువగా అంచనా వేయలేము. దేశవ్యాప్తంగా వ్యాపార వాణిజ్య రంగాలలో పర్యాటక క్షేత్రంలో, ముంబై సినీరంగం వల్ల, హిందీ గీతాలు, వెబ్ సిరీస్‌లతో హిందీ భాష ఎంతగానో విస్తరించింది. తమిళనాడు, మహారాష్ట్రలకు అక్కడి రాజకీయ పార్టీల, గ్రూపుల అధికార రాజకీయ ప్రయోజనాల రీత్యా హిందీ పట్ల అభ్యంతరం ఉండొచ్చు. కాని ఆచరణలో ఒక ఆధునికభాషగా హిందీని ఎవరైనా సులువుగా నేర్చుకోగలరనే వాస్తవాన్ని నిరాకరించలేం.మరోవైపు ఉత్తరాది హిందీ రాష్ట్రాలలో భోజ్‌పురి, మైథిలి, మాగధి, బొందిలి తదితర ప్రాంతీయ (స్థానీయ) భాషలను హిందీ మింగివేసిందనే వాదనలో బలం లేదు. అక్కడి ప్రాంతీయ మాండలికాలకు హిందీ పాలనా భాషగా ఒక చారిత్రక అవసరంగా పరిణమించింది. ఎలాగైతే గోండి, సవర, బంజారా తదితర భాషలకు పరిమితులున్నాయో వాటికీ అంతే! జాతీయోద్యమ కాలం నుంచి, ఈ దేశంలోని వివిధ భాషల మధ్య ఖడిబోల్ హిందీ ఒక అనుసంధాన భాషగా రూపొందింది. ఇంగ్లీష్‌తో పాటు హిందీ ఈ రోజు దేశ ప్రజలను ఏకం చేసే వాహికగా ఉన్నది. బోధన, శిక్షణ పరంగా కేంద్రీయ హిందీ సంస్థాన్, నిదేశాలయ్ తదితర హిందీ విభాగాల ద్వారా కేంద్ర ప్రభుత్వం గత 50 సంవత్సరాలుగా వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. దక్షిణ భారత హిందీ ప్రచారసభతో పాటు ఇతర ప్రాంతాల హిందీ ప్రచార సంస్థలు ఆ భాషా వ్యాప్తికి కృషి చేస్తున్నాయి. ప్రస్తుతం హిందీ కేవలం ఉత్తరాది భాషగా కొన్ని రాష్ట్రాలకే పరిమితం కాకుండా, ఇతర భారతీయ భాషలతో పాటు జాతీయ స్వభావాన్ని సంతరించుకొంది. ఒక లంకెగా, అనుసంధాన భాషగా అభివృద్ధి చెందింది. అయితే ఉర్దూ పదాలను తొలగించి సంస్కృత పదభూయిష్టంగా మారిన మాట వాస్తవం. ఇతరత్రా మణిపురి, సంతాలీ భాషలు తప్ప, ఆయా తెగలకు, గిరిజనులకు చెందిన భాషలు విస్తరించే అవకాశం లేదు. ఉపాధి, ఉద్యోగ అవకాశాల నిమిత్తం ఇంగ్లీషు, ప్రాంతీయ భాషలను నేర్చుకోవలసిందే! మన దేశ కాల పరిస్థితుల్లో జాతీయ అంతర్జాతీయ అవకాశాలను అందిపుచ్చుకోవాలనుకుంటే ఇంగ్లీషు హిందీ తప్ప ప్రత్యామ్నాయాలున్నాయా? విదేశాల్లో ఉద్యోగాల కోసం జర్మనీ, ఫ్రెంచి మొదలైన భాషలను నేర్చుకోవడం అతి కొద్దిమందికే సాధ్యం.

## ట్రంప్ సుంకాల సెగ..!

### టారిఫ్‌లతో వృద్ధికి గండి..!




-ఆరంభంలో సెన్సెక్స్ 787 పాయింట్లు పతనం...

-296 పాయింట్ల నష్టంతో ముగింపు...

ట్రంప్ సుంకాల సెగతో భారత స్టాక్ మార్కెట్ గురువారం భారీగా నష్టపోయింది. ఆరంభ ట్రేడింగ్‌లో 787 పాయింట్లు క్షీణించి 81,000 దిగువకు జారిన సెన్సెక్స్.. మధ్యాహ్నం నుంచి మళ్లీ కాస్త తేరుకుంది. చివరికి సూచీ 296.28 పాయింట్ల నష్టంతో 81,185.58 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 86.70 పాయింట్లు కోల్పోయి 24,768.35 వద్ద ముగిసింది. టెక్స్‌టైల్స్, ఆటో, ఫార్మా, ఐటీ రంగ షేర్లు అధిక అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 23 నష్టపోగా.. టాటా స్టీల్ అత్యధికంగా 2.20 శాతం క్షీణించింది. సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టీపీసీ షేర్లు ఒక శాతానికి పైగా పతనమయ్యాయి. ఆశాజనక త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన హిందుస్థాన్ యూనిలీవర్ షేరు 3.48 శాతం ఎగబాకి సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది. కాగా, బీఎసఈలోని స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు 0.85 శాతం వరకు నష్టపోయాయి.


## అదితి కోసం మెదక్ జిల్లా ఎంపిక




దేశంలో ఫార్మా పరిశ్రమల రంగంలో ఇంధన సామర్థ్య సాంకేతికతను ప్రోత్సహించేందుకు తెలంగాణ సహా ఐదు రాష్ట్రాలను బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ(బీఈఈ) ఎంపికచేసింది. రాష్ట్రం నుంచి మెదక్ జిల్లాను ఎంపిక చేయగా, ఇతర రాష్ట్రాల నుంచి బడ్డి, మడగావ్, అహ్మదాబాద్, బీదర్ జిల్లాలను బీఈఈ ఎంపికచేసింది. స్థిరమైన పారిశ్రామిక పద్ధతులను ప్రోత్సహించేందుకు కేంద్ర విద్యుత్తుశాఖ, అసిస్టెన్స్ ఇన్ డిప్లాయింగ్ ఎనర్జీ ఎఫిషియంట్ టెక్నాలజీ ఇన్ ఇండస్ట్రీస్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్(అదితి) పథకాన్ని కేంద్రం రూపొందించింది. ఈ పథకం కింద రూ. వెయ్యి కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది.

# అనిల్ అంబానీకి ఈడీ లుక్ అవుట్ నోటీస్ జారీ



రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) షాక్ ఇచ్చింది. 3 వేల కోట్ల లోన్ మోసం కేసుకు సంబంధించి ఇవాళ(శుక్రవారం) లుక్ అవుట్ నోటీస్ జారీ చేసింది. గురువారం నాడు విచారణకు హాజరు కావాలని ఆదేశిస్తూ ఈడీ సమన్లు జారీ చేసింది. అనంతరం మరుసటి రోజే లుక్ అవుట్ నోటీసులు ఇచ్చింది. సాధారణంగా ఈడీ కేసు ఎదుర్కొంటున్న వ్యక్తులు దేశం విడిచిపోకుండా లుక్ అవుట్ నోటీసులు జారీ చేస్తుంటారు. లుక్ అవుట్ నోటీసులు జారీ అయిన వ్యక్తులు దేశం విడిచిపోవటానికి అవకాశం ఉండదు. ఒకవేళ వారు దేశం విడిచి పారిపోవడానికి ప్రయత్నిస్తే.. ఎయిర్ పోర్టులు, సీ పోర్టులు, ఇతర మార్గాల దగ్గర వారిని గుర్తించి అదుపులోకి తీసుకుంటారు. కేసు విచారణ ఎలాంటి అంతరాయం లేకుండా సాఫీగా సాగడానికి లుక్ అవుట్ నోటీసులు ఉపయోగపడతాయి. లుక్ అవుట్ నోటీసులు జారీ అయిన నేపథ్యంలో అనిల్ అంబానీ దేశం విడిచిపోవడానికి లేకుండా పోయింది. ఆఖరికి ఎంత అర్జెంట్ బిజినెస్ పని మీద అయినా సరే.. బయటి దేశం వెళ్లాలంటే ఈడీ పర్మీషన్ కావాల్సిందే.కేసు వివరాలు : 2017 నుంచి 2019 మధ్య కాలంలో రిలయన్స్ కంపెనీ యస్ బ్యాంకు నుంచి రూ.3వేల కోట్ల లోన్లు తీసుకుంది. ఈ రూ.3వేల కోట్లను అనిల్ అంబానీ దారి మళ్లించారన్న ఆరోపణలు ఉన్నాయి. లోన్ ఇవ్వడానికి ముందు బ్యాంకు ప్రమోటర్లకు పెద్ద మొత్తం నిధులు అందినట్లు ఈడీ కనుగొంది. రూ.3వేల కోట్ల లోన్ నిధుల మళ్లింపును క్విడ్ ప్రోకోగా తేల్చింది. జులై 24వ తేదీన ఈ కేసుతో సంబంధం ఉన్న 50 సంస్థలపైనా ఈడీ అధికారులు దాడులు చేశారు. దాదాపు మూడు రోజుల పాటు ఈ దాడులు కొనసాగాయి. కాగా, తాజాగా లుక్ అవుట్ నోటీస్ ఇవ్వడంతో అనిల్ అంబానీకి పెద్ద షాకే తగిలినట్లు బిజినెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

## రష్యా నుంచి చమురు దిగుమతి ఆగిందంటూ వార్తలు..!

# స్పష్టతనిచ్చిన ప్రభుత్వ వర్గాలు




అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం లేదని తెలిసిందని, ఇది మంచి నిర్ణయమని అన్నారు. ఈ నేపథ్యంలో దీనిపై ప్రభుత్వ వర్గాలు స్పందించాయి. ఆ వార్తలను తోసిపుచ్చాయి. భారత చమురు శుద్ధి సంస్థలు రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు శనివారం స్పష్టం చేశాయి. ఇంధన దిగుమతులు మార్కెట్ డైనమిక్స్, జాతీయ ప్రయోజనాల దృష్టా జరుగుతున్నాయని పునరుద్ఘాటించాయి. భారత చమురు సంస్థలు రష్యన్ దిగుమతులను నిలిపివేసినట్లు తమకు ఎలాంటి సమాచారం లేదని స్పష్టం చేశాయి. కాగా, ఉక్రెయిన్‌పై యుద్ధం నేపథ్యంలో రష్యాపై పశ్చిమదేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ మాస్కో నుంచి భారత్ పెద్ద మొత్తంలో చౌక ధరకు చమురు కొనుగోలు చేస్తోంది. దీనిపై పశ్చిమ దేశాలు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. మాస్కోతో వ్యాపారం చేస్తోందన్న కారణం చూపుతూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై పెనాల్టీలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోళ్లను దేశీయ సంస్థలు నిలిపివేశాయంటూ వార్తలు వస్తున్నాయి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ వంటి భారత్‌కు చెందిన ప్రభుత్వ చమురు శుద్ధి సంస్థలు గత వారం రోజులుగా మాస్కో నుంచి చమురు దిగుమతులను నిలిపివేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ వార్తలపై అధ్యక్షుడు ట్రంప్‌కూడా స్పందించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి ఇంధనాన్ని ఇండియా కొనుగోలు చేయడం లేదని తెలిసిందని, ఇది మంచి నిర్ణయమని ట్రంప్ అన్నారు. అయితే దీనిపై సమగ్రమైన వివరాలు తెలియదన్నారు. ఇక ముందు రష్యా నుంచి ఇంధనాన్ని ఇండియా దిగుమతి చేసుకోదన్న వార్తలు వినిపించాయని, దాంట్లో ఎంత వాస్తవం ఉందో తనకు తెలియదని, ఒకవేళ అదే నిజమైతే అది మంచి నిర్ణయమని, దీనిపై పునరాలోచన చేస్తామని ట్రంప్ అన్నారు. ఆగస్టు ఒకటో తేదీ నుంచి వివిధ దేశాలపై ట్రంప్ సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ట్రంప్ ఇచ్చిన ఎగ్జిక్యూటివ్ ఆదేశాల ప్రకారం ఇండియాపై 25 శాతం పన్ను పడనున్నది. అయితే రష్యా నుంచి సైనిక వస్తువులు, ఇంధనాన్ని కొనుగోలు చేస్తే భారత్‌పై పెనాల్టీ వేస్తామని ట్రంప్ అన్నారు. కానీ ఎంత పెనాల్టీ కట్టాలన్న దానిపై ఆయన ఏమీ క్లారిటీ ఇవ్వలేదు. ఈ నేపథ్యంలోనే చమురు దిగుమతి ఆగిందంటూ వస్తున్న వార్తలపై ...టీ ఇచ్చాయి.

# గత ఐదేళ్లు ఏపీ ప్రజలు సైకో పాలన చూశారు...

- గత పాలకులు పెన్షన్లు ఇవ్వకుండా ఎగ్గొట్టారు...
- బూతుల పంచాంగం నేర్చుకుంటున్నారు...
- ఇంటికో వ్యాపారవేత్త....
- ప్రకృతి సేద్యంతోనే ఆరోగ్యం...
- నదులు అనుసంధానం చేస్తాం...





ప్రకాశం జిల్లా: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత వైసీపీ పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పాలకులు పెన్షన్లు ఇవ్వకుండా ఎగ్గొట్టారని, ఎన్నికల ముందు రాక్షస పాలన చూశామని వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో ఇబ్బందిపడుతూ పెన్షన్లు పెంచారని అయితే కూటమి పాలనలో ఒక్కసారే పెన్షన్లు పెంచామని ప్రజలకు వివరించారు. ఐదేళ్లు ఏపీ ప్రజలు సైకో పాలన చూశారని సీఎం చంద్రబాబు కామెంట్స్ చేశారు. గత పాలనలో అందరినీ ఇబ్బందిపెట్టారని.. అందుకే, వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదని పవన్ పొత్తు కోసం ముందుకువచ్చారని, రాష్ట్ర ప్రయోజనాల కోసమే బీజేపీతో పొత్తు పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.అమరావతి ఆడబిడ్డలపై జగన్ తన దినపత్రికలో దారుణంగా చిత్రీకరించారని చంద్రబాబు ఫైర్ అయ్యారు. జగన్ పొదిలి వచ్చిన సమయంలో ఆడబిడ్డలు క్షమాపణ చెప్పమని అడిగారని అయితే, వారిపై దౌర్జన్యం చేశారని చంద్రబాబు తెలిపారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వ్యక్తి గత జీవితాన్ని ఒక మాజీ ఎమ్మెల్యే విమర్శించాడని.. అతను పశువువా లేకా మనిషా అర్థం కావడం లేదని చంద్రబాబు సీరియస్ కామెంట్స్ చేశారు. నేనైతే మరోసారి అలాంటివి జరగకుండా మందలించేవాడిని అని కానీ జగన్ ఆ మాజీ ఎమ్మెల్యే ఇంటికి వెళ్ళి పరామర్శించాడని అన్నారు. అవసరమైతే ఇళ్లల్లోకి వెళ్లి టీడీపీ వాళ్ళని లేపేస్తామని జగన్ అన్నాడని, నేను ఒకసారి ఏమారితే నారాసుర రక్త చరిత్ర అని జగన్ తన పత్రికలో రాశారని చంద్రబాబు కామెంట్స్ చేశారు.బూతుల పంచాంగం నేర్చుకుంటున్నారు:గుంటూరులో జగన్ కారు కింద కార్యకర్తలు పడితే చికిత్స చేయకుండా పక్కన పడేశారన్నారు. జగన్‌ని చూసి వారి నాయకులు, కార్యకర్తలు గొడ్డలి వేట్లు, బూతుల పంచాంగం, రప్పారప్పా అంటూ నేర్చుకుంటున్నారని చంద్రబాబు అన్నారు. జగన్ లేపేస్తే చూస్తూ ఊరుకోమని ఇక్కడ ఉండేది సీబీఎన్ అని చంద్రబాబు హెచ్చరించారు. గతంలో తీవ్ర వాదులు, ముఠా నాయకులపై పోరాడానని, ఇప్పుడు ఇలాంటి నేరస్తులు రాజకీయ ముసుగులో వస్తున్నారని.. ఆ ముసుగులు తొలగించాల్సిన అవసరం ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.ఇంటికో వ్యాపారవేత్త:ప్రకాశం జిల్లాలో సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన అన్నదాత సుఖీభవ పథకానికి దర్శి నియోజకవర్గం తూర్పువీరాయపాలెం గ్రామం నుంచి ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటికి ఒక వ్యాపారవేత్తని తయారు చేయాలని ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఇంటికొక సాఫ్ట్‌వేర్‌ని తయారు చేయాలని ఆలోచన చేశామని, ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా సాఫ్ట్‌వేర్ మనవాళ్లే ఉన్నారన్నారు.వాట్సాప్ గవర్నెన్స్:అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెడతామని కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతపురం కేంద్రంగా రీజనల్ కేంద్రాలు పెడతామని, ప్రతి ఒక్కరినీ ప్రోత్సహిస్తామని తెలిపారు. ఏ సర్టిఫికెట్ కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి తెచ్చామన్నారు.ప్రకృతి సేద్యంతోనే ఆరోగ్యం:వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకువచ్చినట్లు చెప్పిన సీఎం చంద్రబాబు రైతులు ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. పంటలకు ఎరువులు ఎక్కువ వేయడం వల్ల క్యాన్సర్ బారిన పడుతున్నారని కాబట్టి, ప్రకృతి సేద్యమే ఆరోగ్యానికి మంచిదని వివరించారు. రైతు కూలీలు చిక్కడం లేదని వ్యవసాయంలో టెక్నాలజీని తీసుకొచ్చామన్నారు. అమెరికా పెంచిన టారిఫ్ వలన ఆక్వా రైతులకు ఇబ్బందని, దీనిపై ఆక్వా రైతులతో చర్చించి సమస్య పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.నదులు అనుసంధానం చేస్తాం:రాష్ట్రంలో 1000 టీఎంసీల నీటితో రిజర్వాయర్లు కళకళలాడుతున్నాయని, రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చేయడానికి నదులు అనుసంధానం చేస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో గుండ్లకమ్మ గేట్లు కూడా రిపేరు చేయలేదని, తాము గుండ్లకమ్మ గేట్లు పెట్టడంతో పాటు నీళ్ల నిల్వ చేశామని తెలిపారు. 1995-96లో వెలుగొండ ప్రాజెక్ట్ తానే ప్రారంభించానని, వెలుగొండ పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వానిదని ఆయన స్పష్టం చేశారు. అన్నం తిన్నారని గుర్తు చేశారు. గతంలో డబ్బున్న వాళ్ళ ఇళ్లల్లోనే బిఎస్ఎన్ఎల్ ఫోన్లు ఉండేవని, కానీ ఇప్పుడు అందరికీ చేతుల్లోకి సెల్‌ఫోన్లు వచ్చాయని తెలిపారు. 2047కి భారతదేశంలో నెంబర్ వన్ రాష్ట్రానికి చిరునామాగా ఆంధ్రప్రదేశ్‌ని తయారు చెయ్యాలని సీఎం చంద్రబాబు అన్నారు.

### అమరావతిలో బసవతారకం ఆసుపత్రికి

## త్వరలో భూమిపూజ

- **ముఖ్యమంత్రి చంద్రబాబు భూమి పూజ చేస్తారని వెల్లడి...**
- **ఏర్పాట్లను పరిశీలించిన బాలకృష్ణ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు...**
- **21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం...**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఈ నెల 13న బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమిపూజ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బాలకృష్ణ, ఆయన సన్నిహితులు గాంధీ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు శనివారం పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ ప్రణాళికలను సీఆర్డీఏ అదనపు కమిషనర్ ప్రవీణ్ బాలకృష్ణకు వివరించారు. మొత్తం 21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మిస్తున్నట్లు బాలకృష్ణ వెల్లడించారు. మూడు దశల్లో ఆసుపత్రి నిర్మాణం ఉంటుందని ఆయన తెలిపారు. జాతీయ అవార్డు రావడంపై సంతోషం...మహిళా సాధికారత ఆధారంగా తీసిన భగవంత్ కేసరి చిత్రానికి జాతీయ అవార్డు రావడంపై బాలకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఇకపై తాను తీయబోయే సినిమాలలో సమాజానికి సంబంధించిన మంచి సందేశాలు ఉంటాయని తెలిపారు. హిందూపురం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. పరిశ్రమలు, అంతర్రాష్ట్ర రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.


## పాలకూరతో ఆరోగ్యం

### రోజూ తింటే జరిగేది ఇదే!



ఆకు కూరలు అంటే చాలా మందికి ఇష్టం ఉంటుంది. ముఖ్యంగా చాలా మంది పాలకూరను ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఎందుకంటే దీనిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి.పాలకూరలో విటమిన్ ఏ, సి,కె తో పాటు ఐరన్ , మెగ్నీషియం, పొటాషియం ఉన్నాయి. అందు వలన దీనిని క్రమం తప్పకుండా తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. అవి ఏంటో ఇప్పుడు చూద్దాం. పాల కూరను ప్రతి రోజూ మన ఆహారంలో చేర్చుకోవడం వలన జీర్ణవ్యవస్థ మెరుగు పడటమే కాకుండా మలబద్ధకం సమస్య నుంచి బయటపడుతాము. అలాగే ప్రతిరోజు పాలకూరను క్రమం తప్పకుండా తినడం ద్వారా కిడ్నీ సమస్యలు దరి చేరవు. పాలకూరలో ఐరన్ చాలా ఎక్కువగా ఉంటుంది. అందువలన ఈ సమస్యతో బాధపడే వారు ప్రతి రోజూ పాల కూరను తినడం వలన ఐరన్ లోపం రాకుండా చూసుకోవచ్చు.అంతే కాకుండా పాలకూర రక్తపోటును నియంత్రించి గుండె జబ్బులను రాకుండా ఆపుతుంది. పాలకూరలో ఉండే విటమిన్ కె ఎముకల ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుస్తుంది. చర్మం నిగారింపులో కూడా పాలకూర ముఖ్య పాత్రపోషిస్తుంది.

## అందంతో అద్భుతం చేయాలా...



అమ్మాయిలు అందంగా,నిగారింపుగా ఉంటే చూడటానికి చాలా బాగుంటుంది.అందువల్లనే అమ్మాయిలు తమ ముఖ సౌందర్యాన్ని కాపాడుకోవడానికి ఎన్నో ప్రయోగాలు చేస్తుంటారు.అంతే కాకుండా మార్కెట్‌లో దొరికే క్రీమ్స్ వాడుతూ..తమ చర్మాన్ని పాడు చేసుకుంటారు.అయితే ఇంట్లోనే ఈ చిట్కాలు పాటిస్తే మెరిసే చర్మం మీ సొంతం అవుతుంది. అంతేకాకుండా,మొటిమలు కూడా ఉండవంట. కాగా, అది ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. కొబ్బరి నూనె ముఖ సౌందర్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందంట. కొబ్బరి నూనెలో ఆముదం మిక్స్ చేసి రోజూ ముఖానికి అప్లై చేయాలి. ఇలా చేయడం వలన ఫేస్ నీట్‌గా క్లీన్‌గా ఉంటుంది.వేసవి కాలంలో ముఖం జిడ్డుగా తయారవుతుంది. అయితే ఈ సమయంలో కొబ్బరి నూనెలో ఆముదం కలిపి రాత్రి సమయంలో ఫేస్‌కు అప్లైచేసి పడుకుంటే, చర్మం పై ఉన్న టాన్ తగ్గి, ఆరోగ్యంగా ఉంటుంది. అంతేకాకుండా తెల్లవారేసరికి అందంగా కనిపిస్తారంట. అలాగే కొబ్బరి నూనెలో ఆముదం కలిపి ఉదయం స్నానం చేసే ముందు ఫేస్‌కు అప్లై చేసి, 10 నిమిషాల తర్వాత స్నానం చేస్తే, మొటిమలు తొలగిపోతాయి. ముఖం అందంగా,కాంతివంతంగా తయారవుతుంది. అదేవిధంగా ముఖంపై ముడతలు లేదా సన్నని గీతలు వంటి కనిపించినా, రాత్రి పడుకునే సమయంలో ఈ మిశ్రమాన్ని ఉపయోగించవచ్చు. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఫ్రీ రాడికల్స్ నుండి చర్మాన్ని రక్షించడమే కాకుండా ముఖంపై వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తాయి.


## గుండె జబ్బులు జయించాలంటే ..ఈ పనులు చేయాల్సిందే..!



ఈ మధ్యకాలంలో వయసుతో సంబంధం లేకుండా చాలామంది గుండె జబ్బులతో బాధపడుతున్నారు.. అయితే ఈ సమస్య ఒకప్పుడు వయసు పెరిగిన వారిలో మాత్రమే కనిపించేది కానీ ఇప్పుడు పాతికేళ్ళు కూడా నిండని వారిలో కనిపిస్తూ అందరిని భయభ్రాంతులకు గురిచేస్తోంది..మరి గుండె సంబంధిత సమస్యల ద్వారా అకాల మరణం పొందుతున్న వారి సంఖ్య కూడా పెరిగిపోతోందని చెప్పవచ్చు. అయితే చాలా వరకు గుండె సమస్యలకు కారణం.. మారుతున్న జీవనశైలి.. తీసుకుంటున్న ఆహారంలో మార్పులే అని నిపుణులు చెబుతున్నారు. మరి ప్రతిరోజు ఈ పనులు చేస్తే మాత్రం గుండె జబ్బులను జయించవచ్చు అని కూడా నిపుణులు సూచిస్తున్నారు. ఇకపోతే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడంతో పాటు వ్యాయామం తగ్గడం వంటి కారణాలవల్ల గుండెపోటు వస్తుందని.. రోజు రోజుకి పెరుగుతున్న గుండె సమస్యల నుంచి బయట పడాలంటే జీవనశైలి లో కచ్చితంగా కొన్నిరకాల మార్పులు చేసుకోవాలని నిపుణులు సైతం సూచిస్తున్నారు.. ఇక రోజువారి జీవితంలో మూడు రకాల పనులు చేస్తే గుండె సమస్యలు వచ్చే ప్రమాదం నుంచి బయట పడవచ్చుట..అవేమిటంటే గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో నడక కీలకపాత్ర పోషిస్తుంది. కాబట్టి రోజులో కనీసం 30 నిమిషాలు వేగంగా నడవాలని.. వేగంగా నడవడం వల్ల కండరాలు బలంగా మారడమే కాకుండా గుండె రక్తాన్ని పంపు చేసే సామర్థ్యం కూడా పెరుగుతుందని సమాచారం.. అలాగే ప్రతిరోజు సూర్య నమస్కారాలను చేయడం అలవాటుగా మార్చుకోవాలని సూచిస్తున్నారు.. యోగాలో ఒక భాగం అయిన సూర్య నమస్కారం వల్ల మొత్తం 12 రకాల వ్యాయామాలు చేసినట్లు అవుతుంది.. ఉదయాన్నే మీరు కనీసం 20 నిమిషాలు ఈ ఆసనాలు వేయడానికి కేటాయిస్తే.. ఖచ్చితంగా గుండె, ఊపిరితిత్తులు బలోపేతం అయి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.. గుండె జబ్బులు రాకుండా ఉండాలి అంటే సైకిల్ తొక్కడాన్ని అలవాటుగా చేసుకోవాలి. వారంలో నాలుగు నుంచి ఐదు రోజులైనా కనీసం రోజుకు 30 నిమిషాల పాటు సైకిల్ తొక్కడం అలవాటు చేసుకుంటే గుండె సంబంధిత సమస్యలు దూరం అవుతాయి.

# అతన్నే పెళ్లి చేసుకుంటా

# అనుష్క శెట్టి క్లారిటీ



20 ఏళ్లుగా దక్షిణాది సినీ పరిశ్రమలో తనదైన స్థానాన్ని సంపాదించుకున్న అగ్రహీరోయిన్ అనుష్క శెట్టి ఇప్పటికీ టాప్ లీగ్‌లో కొనసాగుతోంది. అనుష్క తర్వాత ఇండస్ట్రీలోకి వచ్చిన చాలా మంది హీరోయిన్‌లు ఇప్పటికే పెళ్లి చేసుకుని కుటుంబ జీవితంలోకి అడుగుపెట్టినప్పటికీ, స్వీటి మాత్రం తనకు నచ్చిన దారిలో సాగుతూ కెరీర్‌ను కొనసాగిస్తోంది. 2005లో నాగార్జున హీరోగా నటించిన 'సూపర్' సినిమా ద్వారా వెండితెరపై అరంగేట్రం చేసిన అనుష్క, తన అందంతో, అభినయంతో తక్కువ సమయంలోనే ప్రేక్షకులను ఆకట్టుకుంది. క్లాస్, మాస్ తేడా లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయింది. స్టార్ హీరోలందరితో కలిసి హిట్టైన సినిమాలు చేసింది. 'బాహుబలి' అనంతరం ఆమెకు పాన్-ఇండియా క్రేజ్ వచ్చింది. అదే సమయంలో సహనటుడు ప్రభాస్‌తో అనుష్క డేటింగ్‌లో ఉన్నారనే పుకార్లు మొదలయ్యాయి. వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని ఎన్నోసార్లు వార్తలు వచ్చాయి. కానీ ఈ విషయాలను అనుష్క, ప్రభాస్ ఇద్దరూ ఖండించారు. ఆ తరువాత ఓ ప్రముఖ వ్యాపారవేత్తతో కూడా అనుష్క పెళ్లి వార్తలు చక్కర్లు కొట్టాయి. అవి కూడా చివరికి వదంతులేనని తేలిపోయాయి. తాజా ఇంటర్వ్యూలో పెళ్లిపై క్లారిటీ ఇచ్చింది అనుష్క. ఈ అమ్మడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ బాహుబలి విడుదలైన తర్వాత నాపై పెళ్లి ఒత్తిడి ఎక్కువైంది. కుటుంబ సభ్యులే కాదు, మీడియా నుంచి కూడా ఇదే ప్రశ్న వస్తోంది. నాకు పెళ్లిపై పూర్తి నమ్మకం ఉంది. సరైన వ్యక్తి, సరైన సమయం వచ్చినప్పుడు తప్పకుండా పెళ్లి చేసుకుంటా. ప్రేమ లేకుండా పెళ్లి చేసుకునే ఉద్దేశం లేదు. నేను ప్రేమించే వ్యక్తినే వివాహం చేసుకుంటాను. నా తల్లిదండ్రులు ఈ విషయంలో నాకు మద్దతుగా ఉన్నారు అని చెప్పింది. సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తిని మాత్రం పెళ్లి చేసుకోను అని అనుష్క తేల్చి చెప్పడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దీంతో ఆమె భవిష్యత్తు జీవిత భాగస్వామి ఇండస్ట్రీ వ్యక్తి కాదనే క్లారిటీ వచ్చింది. కాగా, రవి తేజ, నాగార్జున, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో ఎన్నో హిట్ సినిమాలు చేసిన అనుష్క, ఇటీవల సినిమాలకు కాస్త బ్రేక్ తీసుకుంది. ఈ విరామం ఆమె వ్యక్తిగత జీవితంపై ఊహాగానాలకు దారితీసింది. ప్రస్తుతం ఆమె నటించిన 'ఘాటి' చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే రెండు సార్లు వాయిదా పడిన ఈ చిత్రంపై మంచి అంచనాలున్నాయి. విడుదల తేదీపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.

# అవార్డుల వెనుక ఎంతో కష్టం ఉంది



సినిమాల్లో అత్యుత్తమ సేవలు అందించిన టెక్నీషియన్స్ ను గుర్తించి వారి సేవలకు కేంద్ర ప్రభుత్వం జాతీయ పురస్కారాలతో సత్కరిస్తూ ఉంటుంది. కొద్దిసేపటి క్రితమే ప్రభుత్వం 71 వ జాతీయ పురస్కారాలకు అర్హులైనవారి పేర్లను ప్రకటించింది. అందులో టాలీవుడ్ 7 అవార్డులను కైవసం చేసుకుంది. ఈ 7 అవార్డుల్లో రెండు అవార్డులను సొంతం చేసుకుంది హనుమాన్. బెస్ట్ యాక్షన్ డైరెక్టర్ గా నందు, పృథ్వీ ఈ అవార్డును అందుకోనుండగా.. బెస్ట్ ఫిల్మ్ (యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ గేమింగ్ కామిక్) విభాగంలో వెంకట్ కుమార్ చిట్టి మరో అవార్డును అందుకోనున్నారు. టాలీవుడ్ సినిమా థియేటర్ టిక్కెట్లు ఇక తమ టీమ్ ఈ అవార్డులను అందుకోవడంతో డైరెక్టర్ ప్రశాంత్ వర్మ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ.. జ్యూరీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపాడు. 'మా సినిమాకు రెండు అవార్డులు రావడం చాలా సంతోషంగా ఉంది. వీరికి ఈ అవార్డులు వచ్చాయి అంటే కనుక వారి వెనుక ఎంతోమంది కృషి ఉంది. మా నిర్మాతలు, నటులు, టెక్నీషియన్స్ కు నా తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నాను. జ్యూరీ సభ్యులకు మాకు ఈ అవార్డులు ఇచ్చినందుకు మా యూనిట్ తరువాత థాంక్స్' అంటూ చెప్పుకొచ్చాడు.

# ఉత్తమ చిత్రంగా భగవంత్ కేసరి




కేంద్ర ప్రభుత్వం 71 వ నేషనల్ ఫిల్మ్ అవార్డులను ప్రకటించింది. ఉత్తమ చిత్రంగా భగవంత్ కేసరి జాతీయ అవార్డును అందుకుంది. నందమూరి బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో శ్రీలీల కీలక పాత్రలో నటించగా.. కాజల్ హీరోయిన్ గా నటించింది. 2023 లో రిలీజ్ అయినా ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. షైన్ స్క్రీన్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన ఈ సినిమా ఎన్నో అవార్డులను అందుకుంది. నేలకొండ భగవంత్ కేసరిగా బాలయ్య నటనకు ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ముఖ్యంగా ఈ సినిమాలో చూపించిన గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ అనే పాయింట్ ప్రతి ఒక్క తల్లిదండ్రులకు ఒక గుణపాఠం గా చూపించింది. ఇక ఈ విషయం తెలియడంతో నందమూరి ఫ్యాన్స్ సంబురాలు మొదలుపెట్టారు. ఈ ఏడాదిలోనే బాలయ్యకు పద్మభూషణ్ వరించింది. ఆ ఆనందంలో ఉన్నప్పుడే మరో జాతీయ అవార్డును ఆయన సినిమాకు రావడం హర్షించదగ్గ విషయమని నెటిజన్స్ కామెంట్స్ పెడుతున్నారు.

# మ్యూజియంలో గవాస్కర్, పవార్‌ల నిలువెత్తు విగ్రహాలు...!



భారత క్రికెట్‌పై చెరగని ముద్రవేసిన ఆటగాళ్లకు ముంబై క్రికెట్ సంఘం సముచిత గౌరవం కల్పిస్తోంది. ఈమధ్యే వాంఖడే స్టేడియంలో లెజెండరీ ప్లేయర్లు సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్ పేరిట ప్రత్యేక గదిని ప్రారంభించి ముంబై బోర్డు.. ఈసారి విగ్రహాలను ఏర్పాటు చేయనుంది. ఓపెనర్‌గా టీమిండియా విజయాల్లో భాగమైన సన్నీ నిలువెత్తు విగ్రహాన్ని తమ క్రికెట్ అసోసియేషన్ మ్యూజియంలో పెట్టనుంది. బీసీసీఐ మాజీ అధ్యక్షుడైన శరద్ పవార్ స్టాచ్యూను కూడా ఇక్కడే ఆవిష్కరించాలని సంకల్పించింది బోర్డు. ఎంసీఏ మ్యూజియం ప్రవేశం ద్వారంలో.. అంటే లోపలికి అడుగుపెట్టగానే ఇరువురి విగ్రహాలు కనిపించనున్నాయి. 'ఎంసీఏ మ్యూజియంలోకి రాగానే గవాస్కర్, పవార్‌ల నిలువెత్తు విగ్రహాలు సందర్శకులకు స్వాగతం పలుకుతాయి. పవార్ ముంబై క్రికెట్‌లో ఐకాన్ అయితే.. సన్నీ భారత క్రికెట్ గొప్ప ఆటగాళ్లలో ఒకరు. అందుకే.. ఈ ఇద్దరిని గొప్పగా గౌరవించాలనుకున్నాం. గవాస్కర్ నిలువెత్తు విగ్రహం ఆటలో ఆయన అసాధారణ ప్రతిభకు తార్కాణం. రాబోయే రోజుల్లో యు క్రికెటర్లలో స్ఫూర్తి నింపడంలో గవాస్కర్ స్టాచ్యూ కీలకం కానుంది' అని ఎంసీఏ అధ్యక్షుడు అజింక్యా నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించాడు.

# మెకింటోష్ హ్యాట్రిక్




కెనడా సంచలన స్విమ్మర్ సమ్మర్ మెకింటోష్ ప్రపంచ అక్వాటిక్ చాంపియన్‌షిప్సులో అదరగొడుతోంది. ఈ పోటీల్లో ఆమె మూడో స్వర్ణం కొల్లగొట్టింది. గురువారం జరిగిన మహిళల 200 మీ. బటర్‌ఫ్లైలో 18 ఏళ్ల మెకింటోష్ అగ్రస్థానంలో నిలిచింది. కాగా..ప్రపంచ చాంపియన్‌షిప్సులో మెకింటోష్ ఇప్పటికే 400 మీ. ఫ్రీస్టయిల్, 200 మీ. వ్యక్తిగత మెడ్లేలో స్వర్ణాలు నెగ్గింది. ఈక్రమంలో ఐదు స్వర్ణాల మైకేల్ పెల్ప్స్ రికార్డుకు ఆమె గురి పెట్టింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com